File Copy
Dept. of Information and
Public Relation, Hyd A. P.

ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003

ఉదయం ★ ★ Regd. A-304

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్లాజుయల్ 99 అం॥ వరకు
కంటాక్టు కాలం అం॥ 15 4-00
(100 అం॥ 12 నెలలు , 3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు ,, 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,, 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110109

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28-00	రు 23-00
అర సంవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు 8-00	రు 6-25
నెలకు	రు 2-85	రు 2-25

సంపుటి: 1 సంచిక: 275 :: సికిందరాబాద్, 8-7-1961 శనివారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

కువైట్ నుంచి బ్రిటిష్ సేనలు తక్షణమే నిష్క్రమించాలి

భద్రతామండలికి అరబ్ రిపబ్లిక్ తీర్మానం

సమితి దళాలను పంపాలని కొన్ని ఆసియాఫ్రికా దేశాల యోచన

ఐక్యరాజ్యసమితి జులై 7

కువైట్ నుంచి బ్రిటిష్ సేనలు వెంటనే నిష్క్రమించాలని కోరుతూ భద్రతామండలికి ఐక్యఅరబ్ రిపబ్లిక్ నేడొక తీర్మానాన్ని సమర్పించినది

కువైట్‌తో తన వివాదాన్ని శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకోవాలని తీర్మానం ఇరాక్‌ను కోరినది అయితే ఈ తీర్మానంలో ఈ వివాదాన్ని అరబ్‌లీగ్ పరిశీలనకు సమర్పించాలని సూచన చేయలేదు.

సమితి సైన్యాన్ని పంపాలని యోచన

బ్రిటిష్ సేనలను ఉపసంహరింపజేయటానికి వీలుగా కువైట్‌కు ఐక్యరాజ్యసమితి దళాలను పంపాలని కొందరు ఆసియాఫ్రికా దేశాల వారు ఆలోచిస్తున్నారు

బ్రిటిష్ ముసాయిదా

నిన్న బ్రిటన్ సమర్పించిన ఒక ముసాయిదాలో కువైట్ స్వాతంత్ర్యాన్ని అన్నిదేశాలు గౌరవించాలని కోరటం జరిగినది.

అరబ్ సమితి జేసే నిర్మాణాత్మక సూచనలను బ్రిటన్ అభ్యంతరించింది

కువైట్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండాలనికూడా యీ తీర్మానంలో ప్రతిపాదించారు

కువైట్ వివాదంలో సంబంధమున్న వారంతా ఆ ప్రాంతంలో శాంతి భద్రతలకు అనుగుణంగా పని చేయాలని ఆ తీర్మానంలో కోరారు

శాంతియుత మార్గాలద్వారా కువైట్ సమస్యను పరిష్కరించడానికి ఇరాక్ ఇచ్చిన హామీగుర్తిస్తూ కువైట్ ప్రభుత్వం తమ స్వాతంత్ర్యానికి వాటిల్లిన ప్రమాదం తొలగిపోయిందని భావించిన వెంటనే కువైట్ తమ సేనలను ఉపసంహరిస్తామని బ్రిటన్‌చేసిన ప్రకటనను కూడా గుర్తిస్తున్నట్లు యీతీర్మానంలో పేర్కొన్నారు

రష్యా వ్యతిరేకత

కువైట్‌పై భద్రతా మండలిలో బ్రిటన్ ప్రతిపాదించిన తీర్మానంలో బ్రిటిష్ సేనల విరమణ గురించి ఏమీ చెప్పలేదు గనుక ఆ తీర్మానం రష్యాకు అంగీకారయోగ్యంగా లేదని సమితిలో సోవియట్ ప్రతినిధి నేడు అన్నారు బ్రిటిష్ సేనలు ఉప సంహరణే తక్షణ సమస్య అని ఆయన అన్నారు

ఇరాక్‌కు విజ్ఞప్తి

కువైట్ జులై 7

కువైట్ తనదనే వాదాన్ని ఇరాక్ వదులుకోవాలని కువైట్ ప్రభుత్వం ఇరాక్ ప్రధాని కరీం కాసింను కోరినది

నిన్నరాత్రి రేడియో ద్వారా ప్రసారం చేసిన నేడిక్కడ విలేకరులకు విడుదల చేసిన ఆ ప్రకటన కువైట్ నుంచి బ్రిటిష్ సేనలు వెంటనే నిష్క్రమించాలన్న ఐక్య అరబ్ రిపబ్లిక్ విజ్ఞప్తికి సమాధానంగా జారీ చేయబడినది

సచివాలయంగా కింగ్ కోఠీ

(ఆ)

రాజశేఖరరెడ్డి ప్రకటనకు నిజాం సమాధానం

హైదరాబాద్ జులై 7

నిజాం నివాస భవనమైన కింగ్ కోఠీ సచివాలయానికి అనువైన స్థలమని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయాన్ని నిజాం హేళన చేశారు ఇటువంటి అర్థంలేని మాటలవల్ల ప్రయోజనం లేకపోగా అది ప్రజల్లో సమానమవుతుందని ఆయన అన్నారు ఇటువంటి ప్రకటనల పరిణామ స్థానం చెత్త బుగిళాల ఖుట్టేనని అన్నారు

ఒక ఉర్దూ వార పత్రికలో శ్రీ రాజశేఖర్ రెడ్డి ప్రకటనకు సమాధానమిస్తూ నిజాం కింగ్ కోఠీని అందులోని ఫర్నిచర్‌తో సహా తమ తండ్రి జమాదార్ కమాల్‌ఖాన్ వద్దకు 25 కోట్లకు కొన్నారని వెల్లడించారు ఈ విషయాన్ని రజుల వరదపత్రాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు.

ఆ భవనం, ఫర్నిచర్ పేర "కెకె" అనే గుర్తు (అంటే కమాల్ ఖాన్ అని) ఉన్నదని, అమాదుల్ ముల్క్ అనే నవాబు వలపాపై ఈ భవనాన్ని ఆ పాడి ఆకరాలకు ("కెకెకు సరిపోయేట్టుగా "కింగ్ కోఠీ" అని పిలుస్తున్నారని కూడా ఆయన అన్నారు

ఒరిస్సానదుల విజృంభణ

కటక్ జులై 7

గత సంవత్సరం ఒరిస్సాలో జల విలయం ప్రదర్శించిన బ్రాహ్మణ వైతరణీ నదులు తిరిగి ప్రమాదకరంగా నున్నటు నేటిరాత్రి తాజా అందిన వార్తలు వెల్లడిస్తున్నాయి మహానది గూడా పరదోన్ముఖంగా నున్నట్టు తెలుస్తోంది బ్రాహ్మణది ప్రమాద సూచక నీటిమట్టం 65 కాగా 65.70 కు నేటి ఉదయ 6.30 పెరిగినటు వార్త వచ్చింది ఈ సూచక కటక్‌కు 85 మైళ్ళ దూరంలో నున్న జనపూర్‌వద కన్పించింది వైతరణీనది నీటిమట్టం ప్రమాదకరమైన నీటిమట్టంకంటే 1 1/2 అడుగులు ఎక్కువగానున్నది గంటకు 8 అంగుళాల చొప్పున ఈ నది నీటిమట్టం పెరుగుతున్నటు తెలుస్తోంది

కటక్‌వద మహానది నీటిమట్టం 70.20 వున్నది నీటి మట్టం 78 కు పెరిగితే ప్రమాదం సంభవించినట్లే ఈ సూచనల కారణంగా కటక్ జిల్లా అంతా వరద ప్రమాద భరిత ప్రాంతంగా ప్రభుత్వం నేడు ప్రకటించింది ఎడతెగని వానల కారణంగా మహానది క్షణ క్షణం ప్రమాదానికి దాంతిస్తున్నటు హీరాకుడ్‌నించి వచ్చిన వార్తపల్ల ధృవపడుతున్నది

కేంద్రమంత్రి నగరానికి రాక

హైదరాబాదు జులై 7

కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి శ్రీ అహ్మద్ మొయినుద్దీన్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు నగరంలో ఆయన రెండు రోజుల పాటు వుంటారు జులై 10 న ఇక్కడ నుంచి బయలు దేరి ఆయన బెంగుళూరు వెడతారు

రాష్ట్రపతితో పాక్ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ జులై 7

పాకిస్తాన్ సమీప ప్రాంత వ్యవహారాలు పునరావాసశాఖామంత్రి లెఫ్టినెంట్ జనరల్ పీర్ నేడు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకున్నారు,

ఆయన రాజమండ్రి వెళ్ళి గాంధీజీ సమాధిపై పుష్పగుచ్ఛాన్ని వుంచారు

పీర్ రేపు ప్రధాని నెహ్రూతోను కేంద్ర గనులమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్‌తోను కూడా చర్చలు జరుపుతారు, మధ్యాహ్నం విమానంలో లాహోర్ వెళ్ళిపోతారు,

కాంగ్రెస్ టిక్కట్టుకోసం శ్రీ కాళేశ్వరరావు దరఖాస్తు

హైదరాబాదు, జులై 7

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు 1962 హుదూరబ్ ఎన్నికలలో పోటీచేయటానికి కాంగ్రెస్ టిక్కట్టుకోసం దరఖాస్తు పెటుకొన్నట్టు నేడు తెలిసినది

భారత సరిహద్దు పోలీసులపై పాకిస్తాన్ కాల్పులు

యుద్ధ విరమణ శ్రేణి ప్రాంతంలో తిరిగి వారం రోజులనుంచి ఆఘాయిత్యం

జమ్మూ, జులై 7

మెందర్ ప్రాంతంలో పాకిస్తాన్ దళాలు గత వారం రోజులుగా యుద్ధ విరమణ శ్రేణికి ఇవతల వైపున భారత సరిహద్దు పోలీసులపై రైఫిళ్ళతోను మరతుపాకులతోను కాల్పులు జరుపుతున్నట్టు ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

పాకిస్తాన్ వారు జూన్ 29 నాడు ఈ కాల్పులు ప్రారంభించినట్టు తెలుస్తున్నది వారు కొన్ని చేతి బాంబులను కూడా విసిరినట్టు తెలుస్తున్నది ఈ వారంరోజులలో కొన్ని వేలగుళ్ళు పేల్చినటు తెలుసున్నది

భారత సరిహద్దు పోలీసులు మాత్రం చాలా నిగ్రహాన్ని ప్రదర్శించారు

ఆ ప్రాంతంలో గ్రామస్తులు ప్రశాంతంగా ఉన్నట్టు మామూలు ప్రకారం పనిచేసుకుంటున్నటు తెలుస్తున్నది

ఇది ఇలా ఉండగా సుమారు వంద మంది పాకిస్తాని స్త్రీ పురుషులు బాలలు భారత దేశంలోకి చొరబడేయత్నంలో దుంగార్‌కు అభిముఖంగా యుద్ధవిరమణ శ్రేణికి అవతల వైపున ఉన్న ప్రాంతానికి తరలివస్తున్నట్టు తెలిసినది ఆకలి భాధ పడలేక వారిలా వస్తున్నారట పాకిస్తానీ దళాలు వీరిపై కూడా కాల్పులు జరిపినట్టు తెలిసినది

ప్రధానిచే రు. 50 వేలకు చెక్కు

కేరళ వరద బాధితులకు సహాయం

న్యూఢిల్లీ జులై 7

కేరళ వరద బాధితుల సహాయార్థం ప్రధాని నెహ్రూ రు 50 వేలకు ఒక చెక్కును కేరళ ముఖ్యమంత్రికి పంపించారు.

ప్రధాని విజ్ఞప్తి మేరకు శ్రీ జి. బి. రెడ్డి రు 50 వేలకు ప్రధానికి ఒక చెక్కును పంపించారు.

ప్రాచీన సంస్కృత గ్రంథాల ప్రచురణకు యత్నం

రాజకోట జులై 7

ప్రాచీన సంస్కృత గ్రంథాలను పరిశోధించి, వాటిని ప్రచురించటానికి శ్రీ శారదా పీఠ విద్యాసభ వారు తలపెట్టిన పథకానికి ప్రధానిలో కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

భారతరాయబారి శ్రీ సుబిమల్ దత్

హంగరీ అధ్యక్షునికి అధికార పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ జులై 7

శ్రీ సుబిమల్ దత్ జులై 5 వ తేదిన బుడాపెస్టులో హంగరీ అధ్యక్షుడు శ్రీ దోబికి తమ అధికార పత్రాలు సమర్పించారు

రష్యాలో భారత రాయబారిగా వున్న సుబిమల్ దత్‌ను హంగరీ పెక్కాండిపబ్లిక్‌కూడా రాయబారిగా నియమించడం జరిగింది

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ దత్ భారత హంగరీ దేశాల మధ్య పెంపొందుతున్న ఆర్థిక వాణిజ్య సంబంధాలను గురించి ప్రస్తావించారు

హంగరీ అధ్యక్షులు సమాధానమిస్తూ తమ ప్రభుత్వ విదేశాంగ విధానం శాంతియుతమైన సహజీవన సిద్ధాంతం ప్రాతిపదికగా రూపొందించబడిందని చెప్పారు

ప్రపంచంలో కెల్లా పెద్దదైన బెయిలీ వంతెన

సిక్కింలో భారత ఇంజనీర్లచే నిర్మాణం

లింపాంగ్, జులై 7

సిక్కిం రాజధాని గాంగ్‌టాక్‌కు 40 మైళ్ళ దూరంలో భారత ఇంజనీర్లు రంగ్ రంగ్ గార్జిక నిర్మించిన వంతెనకు నిన్న ప్రారంభోత్సవం జరిగింది ఈ వంతెన వల్ల గాంగ్‌టాక్ నుంచి టిబెటు సరిహద్దుల వరకూ ప్రయాణ సౌకర్యాలు కలిగినై

ఈ పర్వత ప్రాంతంలో నిర్మించిన పదిపెద్ద వంతెనలకు ఇతరత్రా నున్న వంతెనలకూ ఒకటేటి వ్యయమయింది. ఈ నిర్మాణంలో టిబెటు నిర్వాసితులు సుమారు 3,500 మంది పనిచేశారు. ఇది బెయిలీ పద్ధతిలో నిర్మించిన వంతెనలలో ప్రపంచంలో కెల్లా పెద్దది.

67వ అఖిల భారత కాంగ్రెస్ మహాసభ

ఏప్రిల్ సన్నాహం

పాట్నా, జులై 7

ఈ సంవత్సరాంతంలోగాని వచ్చే సంవత్సరం ప్రారంభంలోగాని జరిగే అఖిల భారత కాంగ్రెస్ వర్షసత్య సమావేశం జరిగే "కాంగ్రెస్ నగర్" నిర్మాణానికి ఒక పథకాన్ని బిహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష సంఘం రూపొందించింది

పాట్నా నుంచి కలకత్తా వెళ్ళే రైలు మార్గానికి ఈ కాంగ్రెస్ నగర్ కొంత దేటు దూరంలో వుంది. అందువలన అక్కడ ఒక కొత్త రైల్వే స్టేషన్‌ను నిర్మించాలని నిర్ణయించారు

పాట్నా అభివృద్ధి సంస్థలు రూపొందించిన 20 ఏళ్ళ పథకం అనుబంధంగా ఒక అదునిక గృహాలవాడను నిర్మించే నిమిత్తం 600 ఎకరాలను బిహార్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొంది

కాంగ్రెస్ సమావేశానంతరం వెలిసే ఐస్‌లో రహదార్ల నిర్మాణం, మురుగు నీటి పారుదల పౌకర్యాల కల్పన విద్యుత్ పౌకర్యాల కల్పన జరగకపోవటం పాట్నా అభివృద్ధి మండలికి అప్పగించారు

67వ కాంగ్రెస్ మహాసభకు 25 లక్షలు అవ్వవుతుందని అంచనా వేశామని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ కృష్ణ అయ్యారి అన్నారు

స్వచ్ఛంద సేవకులను చేర్చుకొనే కార్యక్రమం త్వరలోనే ప్రారంభమవుతుంది

ప్రాచీన కాలంలో బౌద్ధుల, జైనుల మహా సభలు బిహార్‌లో జరిగినట్టు ఆధారాలున్నాయి ఆ మహా సభలు జరిగిన ప్రదేశాలు ఎక్కడున్నాయో తెలియదు

అటువంటి మహాసభలు పాటలీపుత్ర నగరంలోనే జరిగి వుండవచ్చునని అనుకొంటున్నారు గంగా, సోన, గండక్ నదులు సంగమం చెందిన (త్రివేణి సంగమం) ప్రదేశానికి చేరువగా వున్న పాటలీపుత్ర కూడు గ్రామం కంకార్ బాగ్‌లో సామ్రాట్ అశోకుని ఆధ్వర్యంలో బౌద్ధుల మహా సభ జరిగినట్టు తెలియజేసే చారిత్రాధారాలున్నాయి. కంకార్ బాగ్‌కు దేటుగా వున్న కమలాలో జైనులు తమ మహా సభలు, జరుపుకొని వుండవచ్చును.

సామ్రాట్ షేర్‌షా పరిపాలనా కాలంలో ప్రజ్ఞాతి సంపాదించిన అఫ్ఘన్ కొండజాతి "కార్కార్" వారి ద్వారానే కంకార్ బాగ్‌కు ఆ పేరు వచ్చి వుంటుంది అట్టి కంకార్ బాగ్‌కు దేరుగా 67వ అఖిలభారత కాంగ్రెస్ మహాసభ జరుగనున్నది.

ఒక బ్రిటిష్ దళం ఉపసంహరణ

మరికొన్ని త్వరలో నిష్క్రమించగలవని మధ్య ప్రాచ్య ప్రాంత సేనాధిపతి ప్రకటన

బహ్రెయిన్, జులై 7

కువైట్ నుంచి తన కోల్డ్ స్ట్రీంగార్డ్స్ దళాన్ని బ్రిటన్ నేడు ఉప సంహరించుకొన్నది. ఆ దేశరక్షణకు అవసరమయ్యే కనీస సైన్యాన్ని మాత్రమే ఉంచుతూ ఇతర సైనిక, నౌకా వైమానిక దళాలనుకూడా ఉప సంహరించుకొంటారట.

ఈ విషయాన్ని ప్రకటిస్తూ మధ్య ప్రాచ్య సర్వసేనాధిపతి ఎయిర్ మార్షల్ సర్ బారెస్ ఎల్విర్తీ త్వరలో ఇరాక్ దాడి ప్రమాదం ఉన్నదనటానికి కారణాలేమీ కనపడంలేదన్నారు.

అయితే ఈ ఉపసంహారంకు లైటిలో బ్రిటిష్ సైన్యం సంఖ్యపై వచ్చిన విమర్శలకు బదిరి చేసినది కాదని కూడా ఆయన అన్నారు. కువైట్‌లోని కొన్ని దళాలు అవసరమని ఆయన అన్నారు, వీలుకలగగానే మరికొన్ని దళాలను ఉప సంహరిస్తామన్నారు

బడికను ఆ సాంతం తిరగదోడ జూస్తున్నటున్నా యాత్రాస్థాలు.

ప్రధాని నెహ్రూ అధ్యక్షుడుగా వున్న ప్రజాళికానంపం అన్యాయాని సుగ్రీవ పరిశీలన, చర్చలఅనంతరం కుదిరిన ఒప్పందాన్ని సమగ్రంగా ధృవపరచి, దశాబ్దం గడచిన తర్వాత అకాలంలో తిరుగదోడజూసే యిక యే ఒప్పందానికి, పరిష్కార తీర్పుకు న్యాయవలపాకు విలువవుంటుందిగా ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు సుప్రీం కోర్టుకు అవకాశం లేదుగానున్న అందరి అంగీకారంతో కుదిరిన ఒప్పందాన్ని కాలం గాని కాలంలో సవరించాలని వాదనను కేంద్రం బలపరచక, 1951 ఒడంబడిక అమలు జరిపే విషయంలో మైసూరు, మహారాష్ట్రలపై కేంద్రం ఒత్తిడి తెచ్చి, న్యాయమును నిరసవాలి అనాడు మాత్రమే నిజమైన సుహృద్భావము నెలకొన గలదు జాతీయ సమైక్యత సుగమంకాగలదు అని శ్రీ విశ్వనాథం హెచ్చరించారు

నదీజలాల వివాదం:

సుప్రీంకోర్టు ప్రమేయానికి ఆస్కారం లేదు

శ్రీ తెన్నేటి విశ్వనాథం హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జులై 7

నదీజలాల వివాదాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి తీర్పుకు, లేదా ప్రధాని నెహ్రూ పరిష్కారానికి, లేక జలవిద్యుత్ సంఘ మధ్యవర్తిత్వానికి వదలాలని గావించే సూచనలన్నీ న్యాయశాస్త్ర వివాదోష్టులలో చేయదగిన సూచనలేగానీ ఆంధ్ర ప్రజలు ఆమోదించే సూచనగా జాలదని నదీజలాల వివాదంపై ఆంధ్రప్రజాభిప్రాయాన్ని సమీకరించుటకు కేర్పడిన అఖిల పక్ష సంఘ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శించారు.

ఆంధ్రప్రభుత్వం 1951 ఒప్పందానికి కట్టుబడివుండాలని, దాని పవరణను, మార్పును వారు అంగీకరించకుండా ఆంధ్రప్రజానీకం జాగ్రత్త వహించాలని శ్రీ విశ్వనాథం గారు హెచ్చరించారు.

ఆంధ్ర జిలాలలో పర్యటన ముగించుకొని శ్రీ విశ్వనాథం యీ ఉదయమే యిక్కడకు వచ్చారు పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ యీ వ్యవహారంలో ప్రమేయానికి గల రాజ్యాంగ చాక్కు, బాధ్యతా ధర్మములు గురించి సాకల్యంగా చర్చించారు. నదీజలాల వివాదంలో లోక్యం తేసుకొనే అవకాశం సుప్రీం కోర్టుకు లేదని శ్రీ విశ్వనాథం వివరించారు. రాజ్యాంగ చట్టం 262 సెక్షన్ క్రింద గల అధికారాన్ని పురస్కరించుకొని పార్లమెంటు అంతర్రాష్ట్రీయ జలాల వివాద చట్టమును గావించిందని, అవిధంగా సుప్రీం కోర్టు ప్రత్యక్ష ప్రమేయానికి అవకాశం లేదనీ వారు వివరించారు

శ్రీ విశ్వనాథం యింకా ఇలా వివరించారు

"మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు కీలక సంగ్రామ యోధులను ఉపయోగిస్తున్నాయి కేంద్రప్రభుత్వాన్ని లోబరచుకొని 1951 ఒప్పందాన్ని అమలులో లేకుండా జేసుకోదలచాయారాష్ట్రాలు. ఆ విధంగా ఆ ఒప్పందాన్ని రద్దు పరచుకుంటే అంతర్రాష్ట్రీయ జల వివాదచట్టం క్రింద అంధ్రపై కోరుచర్యలు గైకొని తద్వారా 1951 ఒడంబడికను అమలు జరిపి వుండవలసి వస్తుంది. ఆ పరిస్థితి ఆంధ్రకు తీరగదోడజూస్తున్నటున్నా యాత్రాస్థాలు.

ప్రధాని నెహ్రూ అధ్యక్షుడుగా వున్న ప్రజాళికానంపం అన్యాయాని సుగ్రీవ పరిశీలన, చర్చలఅనంతరం కుదిరిన ఒప్పందాన్ని సమగ్రంగా ధృవపరచి, దశాబ్దం గడచిన తర్వాత అకాలంలో తిరుగదోడజూసే యిక యే ఒప్పందానికి, పరిష్కార తీర్పుకు న్యాయవలపాకు విలువవుంటుందిగా ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు సుప్రీం కోర్టుకు అవకాశం లేదుగానున్న అందరి అంగీకారంతో కుదిరిన ఒప్పందాన్ని కాలం గాని కాలంలో సవరించాలని వాదనను కేంద్రం బలపరచక, 1951 ఒడంబడిక అమలు జరిపే విషయంలో మైసూరు, మహారాష్ట్రలపై కేంద్రం ఒత్తిడి తెచ్చి, న్యాయమును నిరసవాలి అనాడు మాత్రమే నిజమైన సుహృద్భావము నెలకొన గలదు జాతీయ సమైక్యత సుగమంకాగలదు అని శ్రీ విశ్వనాథం హెచ్చరించారు

ఒక్కారా గౌరవార్థం ఢిల్లీలో సభ

న్యూఢిల్లీ, జులై 7

తూర్పుజైర్మనీ ప్రధాని శ్రీ ఎం ఐ. ఒక్కారా గౌరవార్థం ఆ దేశ వ్యవహారాల మండలివారు ఈ రోజు సాయంకాలం ఒక సభ ఏర్పాటు చేశారు.

సమర్థులైనవారిని సిఫార్సుచేస్తే ఢిల్లీలో మార్పులు జరగవు

ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయంపై కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

వరంగల్ జులై 7

"ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులను గతంలో వారిసేవా తత్పరత కాంగ్రెస్ సామ్యవాద సిద్ధాంతంలో వారి హృదయ పూర్వక విశ్వాసం, సమరత వుష్పాజిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల వారు సిఫార్సు చేసినట్లయితే అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఏమీ మార్పులు లేకుండా సరభ్యంతరంగా అమోదిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ పైవిషయాన్ని వెల్లడించారు.

కాంగ్రెస్ అభ్యర్థుల నియామకం విషయంలో కుల మత వర్గ బేధాలను గణించకుండా గరించిన దగిన విషయంగా శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు తను విర్మాటన తాలా అపోదకరంగా వున్నదనీ, రాష్ట్ర కాంగ్రెస్ పరిస్థితి తమకు సంతృప్తి కల్గించినదనీ విరు సంతోషం వెలిబుచ్చారు కాంగ్రెస్‌లో అంతః కలహాలు పెర్పడ్డవని వంతలో పిలువే వార్తా కథనాలు నిరాకరించారు. నిన్నటి వార్తలు పెర్పకి వుంటాయనీ, కాంగ్రెస్‌లో ఎన్ని విభేదాలున్నా, వెలుపలంగా బహుముఖంగా కాంగ్రెస్ పురోభివృద్ధి, విజయాలను కీర్తించటానికి అనేమీ అడుగు రావనీ శ్రీ సంజీవరెడ్డి ధైర్యంగా అన్నారు

వరంగల్ జిలాకు ఉత్సాల దవి

మిగతా 8వ పేజీలో



పంచాంగం

శనివారం
జూలై, 8 1961

శ్రీ పర నంవత్సర నిజజ్యేష్ఠ బహుళ ఏకాదశి రాత్రి 7-27 వరకు, కృత్తిక తెలవారు జామున 5-14 వరకు వర్జ్యం సాయంత్రం 4 48 మొదలు 6 28 వరకు,

వ్యాపారస్తులకు.— వెంటి బంగారాలు పెరుగుదల, వృత్తి నూలు మంది నూనె దినుసులు తేజి కొత్వారి చింతవండు, బెల్లం తేజి మిర్చి పసుపు మంది ధాన్యాలు అవరాలు తేజి

రైతులకు.- నూతన ప్రారంభములకు దున్నుటకు, మంచిది కాదు గాయాలు తగాదాలు రావచ్చు

మంచి చెడ్డలు - వృత్తి వ్యాపారాలకు, ఉద్యోగ ప్రయత్నాలకు శుభ కార్య నిరయాలకు లలిత కళలకు, సినిమా పత్రికా లావాదేవీలకు నూతన పరిచయాలకు మంచిది స్త్రీకుశలేమకు నూతన ప్రారంభములకు మంచిది కాదు

అదృష్ట సంఖ్యలు - 8-7 4

ఆంధ్రభూమి

శనివారం, 8 జూలై 1961

జలప్రళయం

మానవుడు జయప్రదంగా అంతరిక్షంలోకి వెళ్ళి తిరిగివచ్చినా, ప్రకృతిని మాత్రం జయించలేక పోయినాడు ప్రకృతిప్రళయ తాండవం ముందు మానవుడు నిస్సహాయుడై నిలబడవలసిందే. కరుణించమని వేడుకొనడంకంటె మానవుడు చేయకలిగింది లేదని మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల వరద బీభత్సం విశదం చేస్తున్నది అన్నినదులు ఏకకాలంలో ఉప్పొంగటం, ఒకేసారి మూడు రాష్ట్రాలు విపరీతంగా నష్టపడ్డం ఈ తరం వారు వినియుండలేదు.

మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల్లో విపరీతంగా నష్టపడిన రాష్ట్రం కేరళ. ఆ రాష్ట్రంలో అధమం ఒక లక్షమంది, దాదాపు 27,000 కుటుంబాలు నిరాశ్రయమైనట్లు కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ - యం థామస్ వెల్లడించారు సహాయకార్యక్రమాలకు అవసరమైన రెండుకోట్ల రూపాయలలో అర్థభాగం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. వరదలవల్ల ఈ రాష్ట్రాలకు సంభవించిన నష్టం అంచనావేయటం, వరదలు పూర్తిగా తీసి, రాకపోకల సౌకర్యాలు ఏర్పడేవరకూ సాధ్యంగాదు. వెంటనే సహాయ కార్యక్రమాలను ప్రారంభించటం కూడా సాధ్యంగాదు రాష్ట్రప్రభుత్వాలు జిల్లాకలెక్టర్లకు విశేషాధికారాలిచ్చి తక్షణం సహాయ కార్యక్రమాలు ప్రారంభించవలసిందని ఆదేశించినది ఇవి అన్నీ మామూలుగా, అసాధారణ పరిస్థితులు ఏర్పడినప్పుడల్లా, జరిగే పనులే.

దక్షిణాదిరాష్ట్రాలను క్షోభపెట్టిన ఈ జలప్రళయం తరచు సంభవించదు ఇలా సంభవిస్తుందని ముందుగా ఊహించి నష్టాన్ని తగించివేయటానికి చర్యలు తీసుకోవడం సాధ్యంగాదు. అయినా కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లోనూ వరద నిరోధక పథకాలను తయారుచేసి ఆ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి ఇలాంటి ప్రళయాలను నివారించేందుకు ప్రయత్నిస్తున్నది కాని కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికున్న ప్రాముఖ్యం ఈ పథకాలకు ఇవ్వడంలేదు అంతేగాదు అనేక దశాబ్దాల క్రితం కట్టిన ఆనకట్టల వర్తమాన స్థితిని పరిశీలించి వాటిని బలం చేయడానికి ప్రయత్నించడంకూడా లేదు కేరళలో వరదలు అధికం కావడానికి మద్రాసు ప్రభుత్వం పెరియార్‌రిజర్వాయరు నుంచి ఎక్కువగా నీరు వదలడం కారణమని కేరళ అధికారులు ఆరోపించారు పెరియార్ అనీకట పాతదనీ, అక్కడ ఎక్కువ నీరును నిల్వచేసే పక్షంలో రిజర్వాయరు దెబ్బతినే ప్రమాదం వుందని అందువల్ల ఎక్కువనీరును వదలక తప్పదనీ మద్రాసు ప్రభుత్వం సమాధానం ఇచ్చింది

ఈ విషయంమీద ప్రస్తుతం వాద ప్రతివాదనలు జరపడం నిరుపయోగం. అయితే మద్రాసు ప్రభుత్వం పెరియార్ రిజర్వాయరు నుంచి ఎక్కువ నీరును వదలవలసిన పరిస్థితి ఏర్పడిందని ముందుగా కేరళ ప్రభుత్వాన్ని హెచ్చరించి యుండవలసింది ఈ వరదలవల్ల ఒక ముఖ్య విషయం స్పష్టమౌతున్నది కొన్ని దశాబ్దాలక్రితం దక్షిణాదిన వివిధ వదులపై నిర్మించబడిన ఆనకట్టల గతి తనాన్ని పరిశీలించి కృష్ణా నదిపై విజయవాడవద్ద ఆనకట్టకు సంభవించిన ప్రమాదంలాంటి ప్రమాదాలను నివారించేందుకు వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరంఎంతైనావుంది. మైసూరు మద్రాసు, కేరళ రాష్ట్రాలు, వరదల నిరోధానికి ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందించుకుని, ఆ పథకాన్ని అమలుచేయడానికి తక్షణం చర్యలు తీసుకోవలసి వుంటుంది.

మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల్లో సంభవించిన వరదలవల్ల నష్టపడిన వేలాదికుటుంబాలకు పునరావాస కల్పన స్వల్పవిషయంగాదు, సామాన్య విషయంగాదు. ఆ రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం సహాయ కార్యక్రమాలను ప్రారంభిస్తాయి ఇరుగుపొరుగు రాష్ట్రాల్నుంచి ఆహారధాన్యం, వస్త్రాలు, పశువులకు గ్రాసం రవాణా సౌకర్యాలు ఏర్పడిన క్షణం నుంచి సరఫరా కావడానికి ప్రభుత్వం, ప్రజలు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా వైద్య సదుపాయాలను కల్పించి అంటువ్యాధులు ప్రబలకుండా తగినవిధాల్లు చేయవలసివుంటుంది.-

త్రిశూర్ శిఖరారోహణ

భారత బృందం మూడవ విజయం

న్యూఢిల్లీ, జులై 6

గర్వాల్ హిమాలయా పర్వతాలలో 23 870 అడుగుల ఎత్తయిన త్రిశూర్ శిఖరాన్ని భారత పర్వతారోహక దళంలో కొంత మంది సభ్యులు అధిరోహించారని ఆ బృందం నాయకులు శ్రీ గుర్దయాల్‌సింగ్ వద్ద నుంచి యీవాళ ఇక్కడకు చేరిన తంతిని బట్టి తెలుస్తోంది.

వారు పటపగలే యీ శిఖరాన్ని రాన్ని అధిరోహించారని అంతకు ముందు వెన్నెలలో ఆ శిఖరాన్ని అరోహించాలన్న ప్రయత్నం వాతావరణం అకస్మాత్తుగా ప్రతికూలంగా మారినందున విఫలమయిందనీ కూడా ఆ తంతి వార్తలో పేర్కొనబడింది

గత పక్షం రోజులలోనూ యీ బృందం సభ్యులు అధిరోహించిన శిఖరాలలో ఇది మూడవది.

భారత పర్వతారోహకులు యీ శిఖరాన్ని ఇదివరకే మూడుసార్లు అంటే 1951 లోనూ, 1956లోనూ, 1959 లోనూ అధిరోహించారు.

1951 ఒప్పందాన్ని రద్దు చేయరాదు

కర్నూలు, జులై 6

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల సత్వర నిర్మాణానికి ఆందోళన జరుపుటకే యీ నెల 4 వ ఆంధ్ర కాన్పిలు సభ్యుడగు శ్రీ దండువల్లి సుబ్బారావు అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది యీ సమావేశము పటణ కమ్యూనిస్టు పార్టీకి చెందిన శ్రీ చెంద్రావులారెడ్డి సోషలిస్టు పార్టీకి చెందిన శ్రీ తాళ్ళపల్లి రామచంద్రశర్మ, స్వతంత్రసభ్యుడగు శ్రీ టి బి సుబ్బారావు యే ర్పాటు చేశారు యీ సమావేశమునకు కాంగ్రెసువారు యెవ్వరూ రాలేదు

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి మొట్టమొదట మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెసు సంఘము సరియైన ఆదేశాలు క్రింది సంస్థలకు యివ్వని కారణమున కాంగ్రెసు వాదులు యిటువంటి మంచి కార్యాలలో కూడ ఇతర పార్టీలున్నారని చేతులు కలపక దూరముగా నున్నారనియు 1951 లో నదీజలాల ఒప్పందాలను రద్దు కాకుండా చూడవలసిన పని ప్రతి ఆంధ్రునిపై యున్న దన్నారు

శ్రీ భవాని ప్రసాద్ ఆంధ్రులు 'అన్నదాతలని' యితర రాష్ట్రాలకు బియ్యం సరఫరా చేయుచుండిరనియు యికముందట, నదులలోని 58 వంతు నీళ్ళకు బదులు 28 వంతులే ఆంధ్రులకు లభ్యమగునన్నారు

కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీ వై వి కృష్ణరావు మాట్లాడుతూ 1951 లో జరిగిన ఒప్పందాన్ని రద్దు చేయవలెనని మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు యెందుకు ఆందోళన చేయుచున్నవో తెలియకున్నదనియు యీ విషయమై ప్రత్యేక కమిటి కేంద్రము యెందుకు యేర్పాటుచేసినదో తెలియకున్నదనియు యీ ఒప్పందం జరిగినప్పుడుఆంధ్ర రాష్ట్రము సంయుక్త మదరాసు రాష్ట్రములో ఉన్నందున ఆనాడు ఆ ఒడంబడికలో సంతకము చేసిన శ్రీ భక్తవత్సలం తమకు అనుకూలముగా మాట్లాడుకున్నారనియు, యిన్ని రాష్ట్రములలో కాంగ్రెసువారే అధికారములో నుండి కేంద్రములో నెహ్రూ ప్రధానిగా యుండి యీ విషయమై మౌనభావము వహించుట చూడ ఆంధ్రులకు అన్యాయము చేయదానుకొన్నట్లు. స్పష్టమైనందున, ఆంధ్రులందరు ఒకటిగా చేరిన బొంబాయి ధనికులు యెత్తులను పడగొట్టవచ్చు నన్నారు

స్వతంత్ర భావన సభ్యుడగు శ్రీ వాలిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రులు తలంచుకొన్న చేయలేనిది యేదియులేదనియు భారతావనిలో భాషా ప్రయుక్త సిద్ధాంతాలను అమలు జరుపమని పట్టు పట్టి పొట్టి శ్రీరాములవారి త్యాగశక్తి వలన ఆంధ్ర 1958 లో రాష్ట్రమును సాధించుకోగలిగిరనియు 1947 క్రితం ఆంధ్రులు యెంత త్యాగాలు చేసిరో అందరికి తెలిసినదేననియు, యీ నదీజలాల ఒప్పందాలను సవరించినట్లయితే అన్ని త్యాగాలకు ఆంధ్రులు సిద్ధముగా నున్నారని తెలుపవలసిన పనిలేదనియు భారత ప్రభుత్వము వారు నియమించిన గుల్జారి కమిషన్ వారు వాలుగు చోట్లలో వాలుగు మాటలు చెప్పినందు వల్ల వారు యిచ్చు తీర్పు ఆంధ్రులకు వ్యతిరేకముగా నుండునని చెప్పుటకు సందేహము లేదనియు కాన ఆంధ్రులు నడుములు బిగించి 1951 సం॥ ఒప్పందాని రద్దుగాక చూడవలెనని ఉద్బోధించారు

తదుపరి శ్రీ తన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ కాంగ్రెసు వాదులయిటువంటి విషమ సమస్యలో చేతిలు ముడుచుకొని కూర్చుండుట చాల ఆశ్చర్య కరమనియు శ్రీ సంజీవరెడ్డి భువనగిరిలో యిచ్చిన మాటలు నిలబెట్టుకొని 1951 సం॥ ఒడంబడిక రద్దుకాకుండా చూడవలెననియు ఉద్బోధించారు.

సభ ముగింపుకు ముందు 1951 సం॥ నదీజలాల ఒప్పంద ము మరద్దు చేయరాదని తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడింది

నూజివీడు సమితిలో హరిజన దినోత్సవం

నూజివీడు జులై 7

నూజివీడు పంచాయతీ సమితిలోని పోలసాని పల్లెలో హరిజన దినోత్సవం జరిగింది. ఆటల పోటీలు, పరిశుభ్రమైన ఇండ్ల పోటీలు, సంగీత పోటీలు జరిగాయి

రాత్రి బహిరంగసభ జరిగింది సభకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ విశ్వనాథం అధ్యక్షత వహించారు

హరిజన దినోత్సవప్రాధాన్యతను గూర్చి శ్రీ కె కోటేశ్వరరావు, శ్రీమతి కె కృష్ణవేణిగార్లు ఉపన్యసించారు

వివిధ పోటీలలో గెలుపొందిన వారు స్థానిక పంచాయతీ అధ్యక్షులు శ్రీ విశ్వనాథం బహుమతులు పంచారు గొల్లపల్లి గ్రామసేవిక్ శ్రీ యస్ అప్పారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

మంత్రి శ్రీ రంగారెడ్డికు మార్తెల వివాహం

తిరుపూనూర్, జులై 6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంటు సమాచార శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి గారి ద్వితీయ, తృతీయ పుత్రికల వివాహమహోత్సవాలు మొన్న 30 మధ్యాహ్నం 12-2 గంటలమధ్య తిరుపూనూర్ పద్మావతి అలయంవద్ద అతివైభవంగా జరిగాయి శ్రీ రంగారెడ్డిగారి ద్వితీయ పుత్రిక చి॥ సౌ॥ రాధను చి॥ వి బి విశ్వనాథరెడ్డి బి యి (అసిస్టెంట్ ఇంజనీర్‌కి) తృతీయ పుత్రికను చి॥ సౌ॥ పరోజను చి॥ ఆర్ బలరామరెడ్డి (యం బి బి యస్ ఫైనల్)కి యిచ్చి పాణిగ్రహణోత్సవాలు శాస్త్రీయంగా జరిపారు ఈ మహోత్సవంలో అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ నూకల రామచంద్రారెడ్డి శ్రీ యస్ బి పి పట్టాభిరామారావు, శ్రీమతి మానుమాబేగం శ్రీ పి వి జి రాజు శ్రీ కల్లూరి చంద్రమౌళిగార్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు శ్రీ జి యస్ రాజు శ్రీ ఆర్ బి రామకృష్ణంరాజు, శ్రీ యం ఆర్ అప్పారావు, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ మూర్తిరాజు నాదమునిరెడ్డి, ప్రముఖ రాజకీయ నాయకులు వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ గోవిందరాజుల నాయుడుగారు, శ్రీ పి నరసింహం శ్రీ పెడి లక్ష్మయ్య శ్రీ సింహాద్రి డాక్టర్ గిడుగు వెంకట సీతాపతి వాఙ్మయమహాధ్యక్ష శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య సంస్కృత శ్లోకాలతో వధూవరులను ఆశీర్వదించారు తదనంతరం శ్రీ రంగారెడ్డి విందువేశారు

ఈ వివాహ మహోత్సవ సందర్భంలో వధూవరులను ఆశీర్వదిస్తూ భారత ప్రధానమంత్రి శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఇతర కేంద్ర మంత్రులు పేట్ మంత్రులు ఉపమంత్రులూ పంపిన టెలిగ్రాములూ అభినందనలు అందజేశారు.

బస్తర్ మాజీ మహారాజు వివాహం

న్యూఢిల్లీ, జులై 7

బస్తర్ మాజీ మహారాజు శ్రీ ప్రవీణ్ భంజ్‌దేవ్ రాకుమారి శివరాజ్ కుమారిల వివాహం జులై 4న ఇక్కడి శ్రీ భంజ్‌దేవ్ నివాస గృహంలో జరిగింది. ఆ వధువుకు రాణి వేదవతి అని శ్రీ భంజ్‌దేవ్ పేరు పెటుకొన్నారు

మంగళ వారం రాత్రి వివాహం జరిగే భవనానికి శ్రీ భంజ్‌దేవ్ నిరాడంబరంగా వెళ్ళారు ఊరేగింపు జరుగలేదు వివాహానికి భంజ్‌దేవ్ బంధువులు ఎవ్వరూరాలేదు ఈ వివాహానికి మీ అనుజుని (వస్తుత) బస్తర్ మహారాజు) ఎందుకు అహ్వానించలేదని ప్రశ్నించగా అవసరం లేదానుకున్నాను అని శ్రీ భంజ్‌దేవ్ సమాధానం ఇచ్చారు జులై 10 న వధూవరుల శ్రీ సహస్రాన కలుసుకొన్న అనంతరం శ్రీ భంజ్‌దేవ్ బస్తర్ వెడతారు.

ఏలూరు రోటరీ క్లబ్

శ్రీ పైండా వెంకటరత్నం అధ్యక్షుడుగా ఎన్నిక

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జులై 7

సానిక కళాక్షేత్ర భవనంలో ఏలూరు రోటరీ క్లబ్ సమావేశం శ్రీ పైండా వెంకట రత్నంగారి అధ్యక్షతను జరిగింది

శ్రీ డి శివకుమారశాస్త్రి కబ్ చేసిన సేవను విశదీకరించారు విజయవాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ చింతా సర్వారావు క్లబ్ నిర్వర్తించవలసిన పాత్ర గురించి ప్రసంగించారు

శ్రీ కె యస్ బాబు రెండు స్కాలర్‌షిప్పులు ఇవ్వడానికి తమ సంసిద్ధతను ప్రకటించారు శ్రీ వెంకట రత్నం విందు చేశారు తదనంతరం క్రింది వారితో కార్యవర్గం ఏర్పడింది

అధ్యక్షులు : శ్రీ పైండా వెంకట రత్నం ఉపాధ్యక్షులు శ్రీ డాక్టర్ రాజశేఖరరావు కార్యదర్శి శ్రీ డాక్టర్ చంద్రశేఖర్ సహాయ కార్యదర్శి శ్రీ యు వి పాండురంగారావు కోశాధికారి, శ్రీ కె వి రాధాకృష్ణరావు డైరెక్టర్లు శ్రీ మోతే కృష్ణకుమార్ శ్రీ కె యస్ బాబు, శ్రీ డాక్టర్ మృత్యుంజయరావు, శ్రీ కె పి రాజు శ్రీ ఉమా జనార్ధనరావు గార్లు శ్రీయుతులు కొమ్మా రెడ్డి సూర్యనారాయణ, కలగర నాగలింగేశ్వరావుగార్లను క్లబ్ సభ్యులుగా చేర్చుకున్నారు. శ్రీ గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు.

కృష్ణా జిల్లా కేంద్ర గ్రంథాలయం

:(0):

సభ్యుడుగా శ్రీ ఆకుల కొంతారాయుడు ఎన్నిక

(ఆంధ్రభూమి వార్తాప్రతినిధి)

హనుమాన్‌జంక్షన్, జులై 7

నూజివీడు తాలూకా నుండి జిల్లా కేంద్ర గ్రంథాలయ సభ్యునిగా శ్రీ ఆకుల కొంతారాయుడు నూజివీడు పంచాయతీఅధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

కేంద్ర గ్రంథాలయం

శ్రీ కలపాల సూర్యప్రకాశావు సభ్యుడుగా ఎన్నిక

గన్నవరం, జులై 7

గన్నవరం, నుంచి కేంద్ర గ్రంథాలయ సభ్యులుగా ముదునూరు పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు 18 వోట మెజారిటీతో గెలుపొందారు

వీరితో పోటీ చేసిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ జి పుల్లారెడ్డి ఓడిపోయారు

స్థానిక పంచాయతీ ఆఫీసరు శ్రీ జి వెంకటేశ్వర్లు ఈ ఎన్నిక జరిపించారు ఎన్నిక అనంతరం విజయం పొందిన శ్రీ సూర్య ప్రకాశరావును పట్టణంలో ఊరేగించారు, శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహంవద్ద, శ్రీయల్ కనకయ్య అధ్యక్షతను జరిగినసభలో కాంగ్రెసు అభ్యర్థి విజయానికి కృషి చేసిన వారికి శ్రీ కాసాని వెంకటరత్నం అభినందనలు తెలిపారు

శ్రీయుతులు ఏ లక్ష్మయ్య, వి. సీతారామయ్య, కలపాల సూర్యప్రకాశరావు కూడా మాటాడారు

శ్రీ లంకా రామారావు వందన సమర్పణచేశారు

నూజివీడు తాలూకా నుంచి శ్రీ ఆకుల కొంతారాయుడు (కాం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కూచిపూడి కళ

శ్రీ కోరాడ నరసింహారావు ప్రసంగం

కలకత్తా, జులై 7

భారతీయ సంస్కృతిని సమగ్రంగా ప్రజారంజకంగా ప్రతిబింబించవేయగలిగిన సాహిత్యసంపద సకల విధాభినయ సరవద కూచిపూడికళకే కలదని, అట్టి కళను సర్వ ప్రజా మోదకరంగా, ప్రస్తుత కాలాను గుణ్యంగా సంస్కరించుకొని ప్రదర్శింప వలసిన బాధ్యత వర్తమాన కళాకారులపై నున్నదని, కళాకారులను తగురీతి పోషించి కళోన్నతికు కావలసినంత సహాయం చేయవలసిన బాధ్యతరహిత ప్రజానీకంమీదను ప్రజా ప్రభుత్వం మీదను ఉన్నదని శ్రీ కోరాడ నరసింహారావు చెప్పారు

శ్రీమతి ఇందాణి రమణ్ నాట్య బృందములో పురుష నర్తకులకు వాయకుడుగాను, కూచిపూడి అంశాలకు దర్శకుడుగాను వ్యవహరిస్తూ ఇటీవల హైకృష్ణిమ దేశాలన్నీ పర్యటించి పారిస్ నగరులో జరిగిన అంతర్జాతీయ నృత్యప్రదర్శనల పోటీలలో పాల్గొన్న పురుష నర్తకులందరిలోకి ప్రథముడుగా ఎన్నిక పొంది విశేష ప్రఖ్యాతిగాంచిన శ్రీ కోరాడ నరసింహారావుకు కలకత్తా ఆంధ్ర సంఘంవారు క్రిందటి గురువారం (జూన్ 29 వాడు) సన్మానం చేశారు.

శ్రీ జయంతి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో మాట్లాడుతూ, తమ గురువులైన వర్గీయ వేదాంతం లక్ష్మీనారాయణగారి కటాక్షంవల్లను, ఆంధ్ర ప్రజల ఆశీర్వచనాలవల్లను, శ్రీమతి ఇందాణియొక్క అరిక పోత్సాహం వల్లను తాము, తమ బృందంవారు శాస్త్రీయ నృత్యమైన కూచిపూడికళను అంతర్జాతీయ రంగభూమిపై విజయవంతంగా ప్రదర్శించ గలిగామని శ్రీ కోరాడ నరసింహారావు అన్నారు.

దూర దేశంలో తెలుగు తనాన్ని నిలబెట్టుకుంటూ, అన్నిరంగాలలోను కృషిచేస్తూ సంఘ జీవితానికి దోహదంగా ఉంటున్న కలకత్తా ఆంధ్ర సంఘానికి తమ వల్లనైన సహాయం చేయడానికి సర్వదా సిద్ధులమేనని శ్రీ కోరాడ నరసింహారావు చెప్పారు.

శాసన సభనుంచి అలీరియన్ సభ్యుల నిష్క్రమణ

పారిస్, జులై 6

జాతీయ శాసన సభలో అరిక అంశాల పై చర్చ జరుగుతుండగా ఒకడజను మంది అల్జీరియన్ సభ్యులు సదమంది నిష్క్రమించారు

అల్జీరియాలో ఒకవైపున రక్తం ఏరులుగా స్రవహిస్తూంటే, అల్జీరియా సమస్యను తప్ప మిగిలిన సమస్యల నన్నిటిని చర్చించడం ఆశ్చర్యకరంగా తోస్తున్నది అని ఇందులో ఒక సభ్యుడు అన్నాడు

సమ్మెదార్లలోను, ప్రదర్శకులతోను తమ ఏకభావాన్ని తెలియ చేసిందుకు యీసభమందినిష్క్రమిస్తున్నామన్నారు.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

405 4మీ (740 కిలోసై)

ప్రసారం 1

ఉ॥ 6-30 సుప్రభాత్ 6 35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7 00 తెలుగులో వార్తలు 7-15 అమరవాణి 7 80 శ్యామలాదేవి రాగ్ జవన్‌పురి 7 45 సంగీతశిక్షణ 8 00 ఆంగమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఇండియన్ మార్కెట్ న్యూస్ 7-85 సుబద్ధ సంగీత్ 8 45 పిలలకు పాటలు 9-00 'బచ్చోంకేలియే' 9 30 ప్రసార సమాప్తి

ప్రసారం 2

మ॥ 12 80 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1 45 విరామసంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం 3-00 తరుణభారతి యువజనులకార్యక్రమం 4 00 వాతావరణ సూచన, వ్యాపార సమాప్తి

ప్రసారం 3

సా॥ 6 00 సానిక వ్యాకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు 6 15 'నగరవాణి' 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ కోతలకు 7-80 కర్నవల్ నాటిక (హిందీ) 8 00 చిత్రసీమ 8-30 అలీ అక్బర్‌ఖాన్ సరోద్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9 45 శ్యామలాదేవి రాగ్ యమున్ 10-00 అలీఅక్బర్ ఖాన్ సరోద్ 10-30 వాతావరణ సూచన, వ్యాపార సమాప్తి

హైదరాబాదు-బి

ప్రసారం 1

49 02మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 8-45 కి చంద్రమౌళి 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారం 2

42 02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె 2-10 శ్రీ యస్ సంగీతం 2-20 హైదరాబాదు ఎ వలె 4 00 వాతావరణ సూచన, వ్యాపార సమాప్తి

ప్రసారం 3

60 12 మీ (4990 కిలోసై)

సా॥ 6 00 హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 కి చంద్రమౌళి 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కి చంద్రమౌళి 8-00 హైదరాబాదు ఎ వలె 9-15 రాగలక్షణం గళ 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 శుభోదయం 6-35 భక్తిరంజని త్యాగరాజ కీర్తనలు 6-55 వ్యాపార విశేషాలు 7 00 తెలుగులో వార్తలు 7-15 అమరవాణి, 7-30 త్యాగరాజ కృతిసమామ్నాయం నేదునూరి కృష్ణమూర్తి 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8 30 పాల వల్లి 9-00 ప్రసారసమాప్తి

మ॥ 12-30 సుసర్ల శివరామ్ 1-00 అలీఅక్బర్‌ఖాన్ సరోద్ 1 80 లలిత సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము

3 80 తరుణభారతి 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6 00 సానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-80 కల్పలత-గ్రీతలుకోరిన పాటలు 8-00 ఎస్ పి హెచ్ కృష్ణమాచార్యులు 9-00ఆంగ్రమున వార్తలు 9-15 లలితసంగీతం 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 వాద్య సంగీతం 10-00 సుసర్ల శివరామ్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

స్వాతంత్ర్యం కోసం అల్జీరియా నిశ్చయం

ట్యూనిస్, జులై 6

స్వాతంత్ర్యం కోసం తుదివరకు పోరాడాలనే నిశ్చయం, సహారాలో అల్జీరియా సమైక్యతను కాపాడాలనే నిశ్చయం అల్జీరియాలో నిన్న జరిగిన ముప్పైం ప్రదర్శనల వల ద్యోతకమవుతున్న దని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వం నిన్న రాత్రి చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు

చిరుతపులి అఘాయిత్యం

బోత్, జులై 7

ఇచటికి 5 మైళ్ళ దూరంలో గల పొన్నేర్ గ్రామంలో యీ నెల 3 న ఒక చిరుతపులి సాయంకాలం వేళ ఇద్దరు స్త్రీలమీద పడి గాయపరిచింది వారిని వెంటనే ఇక్కడి ఆస్పత్రిలో చేర్చారు. గాయాలు తీవ్రంగా లేవు.

రోటరీ క్లబ్ సమావేశం

హైదరాబాదు, జులై 7

మొన్నరాత్రి రిట్జ్ హోటలులో జరిగిన రోటరీ క్లబ్ సమావేశంలో నూతన అధ్యక్షుడు డాక్టరు రాసేజీ తదితర సభ్యులూ ప్రమాణ స్వీకారం చేశారు, ఈ ప్రమాణ స్వీకారోత్సవాని రోటరీ కబ్ మాజీ అధ్యక్షుడు డాక్టరు రాయ్ భండారీ నిర్వహించారు

నూతన ప్రపంచ వాతావరణాన్ననుసరించి వివిధ రంగాల్లో క్రొత్త పంథాల ననుసరిస్తూ, దేశం నలు మూలలకూ స్నేహ సౌహార్దాల సందేశం అందచేయాలని, తమలో నున్నవిభేదాలను విస్మరించి ద్విగుణీకృతోత్సాహంతో ప్రజాసేవ చేయాలని శ్రీ పి ఎల్ భండారి సభికులకు హితవు చెప్పారు

రోటరీ కబ్ సభ్యులను ఒకదేశం నుంచి మరో దేశానికి పంపిస్తూ వారి ద్వారా అంతర్జాతీయ రంగంలో స్నేహ సద్భావాలను, సహకారాలను వ్యాపింప చేయడం ఈ క్లబ్ ఆశయాలలో ప్రధానమైనవని మాజీ కార్యదర్శి డాక్టరు యు ఆర్ పారగేంకర్ అన్నారు. హైదరాబాదు పరిసర గ్రామాల్లో రాత్రి పాఠశాలలు నెలకొల్పటం జరిగిందనీ, ఈ వ్యయాన్ని గౌరవనీయులైన ఖాన్ బహదూర్ సి చి తీరావూర్ వాల ద్వారా విజ్ఞానిధి నుండి నెలకు 65 రూపాయల చొప్పున మూడు సంవత్సరాల వరకూ మంజూరు అయిందనీ ఈ సమావేశంలో విశద పరిచారు

యోగ్యులైన ఐదుగురు విద్యార్థులకు ఈ క్లబ్ యూత్ సర్వీసు ద్వారా ఉచిత వేతనాలు బహూకరించారు.

ఫెలిడెల్ఫియా కళాశాలలో ఉన్నత విద్య నభ్యసించిన ఈకబ్ సభ్యుడు శ్రీ పి కె తిరుమలరావు ఉస్మానియా విశ్వ విద్యాలయంలో రీడరు పదవి లభ్యమయిందని ఈ సమావేశంలో తెలిపారు

ఈ ఉత్సవాన తంతరం విందు కూడా జరిగింది

ఆంధ్ర ప్రదేశ్ నర్సుల సంఘ వార్షికోత్సవం

వరంగల్, జులై 7

అఖిల భారత నర్సుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ విభాగం 4వ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది ఈ ఉత్సవాన్ని నర్సింగ్ అసిస్టెంటు డైరెక్టరు కుమారి ఇ డి పీక్వెరా ప్రారంభించారు ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్ ఎ అల్వాపీ ప్రారంభోత్సవం చేశారు కుమారి ఎథెల్‌ఫారే సమావేశానికి అధ్యక్షత వహించారు వరంగల్ జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి మోహినీబీన్ పథకు వ్యాదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

రోగులకు చేసే సేవలో మాతన ప్రమాణాన్ని నెలకొల్పాలని కుమారి పీక్వెరా నర్సులకు హితవు చెప్పారు

"డాక్టరు పాత్రకంటే నర్సు పాత్ర గౌరవనీయమైనది అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో హైదరాబాదు ఉస్మానియా అస్పత్రి నర్సు కుమారి సకుమామోజీన్‌కు ప్రథమ బహుమతి, హనుమకొండ విక్టోరియా స్మారక అస్పత్రి నర్సు కుమారి ఎన

శ్రీశైల పునరుద్ధరణ సంఘ తొలి సమావేశం

—:(o):—

విరాళాల సేకరణ మార్గాల పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జులై 7

శ్రీశైల దేవాలయ పునరుద్ధరణ సంఘ తొలి సమావేశం నేడిక్కడ గ్రీన్ లాండ్స్‌లో ముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతన జరిగింది సుమారు 12 లక్షలు వ్యయం కాగల పునరుద్ధరణ కార్యక్రమానికి నిధులు వసూలు చేసే మార్గాలపై చర్చ జరిగినది.

ఆరంభంలో దేవాదాయ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య ఈ ప్రాచీన దేవాలయ చరిత్రను వివరించారు ఈ దేవాలయంలో ఉన్న శ్రీశైల మల్లికార్జునస్వామి మన దేశంలో ఉన్న 12 జ్యోతిర్లింగాలలో ఒకటి శ్రీశైలంలో మూడు లక్షల ఖర్చుతో ఒక పర్వతం నిర్మించబడుతున్నదని దానిలో యాత్రికులకు ఉచితంగా వసతి కల్పిస్తారని అన్నారు నాలుగు గోపురాలను పునరుద్ధరించవలసి ఉన్నదని ఆయన అన్నారు. ఈ వాలింటిలో ఒక దానిని 1667 లో వీర శివాజీ ఈ ఆలయాన్ని సందర్శించినప్పుడు నిర్మించారు

దేవాదాయశాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రజల వద్దకు విరాళాలకోసం వెళ్ళటానికి ముందు సంఘ సభ్యులు తమ విరాళాలను ఇవ్వాలని అన్నారు ప్రభుత్వం ప్రజల ఇతర దైవంగల ఆవసరాలను తీర్చవలసి ఉంటుంది గనుక ఈ పనిని కేవలం ప్రభుత్వమే చేయజాలదని ప్రజలు విరాళాలిచ్చి తోడ్పడాలని ఆయన అన్నారు.

సంఘ అధ్యక్షులైన ప్రజాశిక్షణ మంత్రి శ్రీ పి పిడతల రంగారెడ్డి మాటాడుతూ తనవంతైనంత కార్యానికి ప్రజలు విరివిగా విరాళాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. పునరుద్ధరణ సంఘం ఏర్పడ్డ వెంటనే శ్రీ పి వి రామస్వామి అయ్యర్‌వంటి వ్యక్తులు విరాళాల ఇవ్వటానికి ముందుకు వచ్చారని ఆయన అన్నారు. శ్రీ రామస్వామి అయ్యర్ రు. 1000 విరాళంగా ఇచ్చారు

ఎ పి సి. సి. అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున వర్మం రాజు కూడా విరివిగా విరాళాలు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ శ్రీ చంద్రమౌళి పలహామ సభ్యులు పాటించాలని అన్నారు ఈ సందర్భంలో శ్రీ సంజీవయ్య ఆంధ్రపత్రికా సంపాదకులు విరాళాలను స్వీకరించి దాతల పేర్లను పత్రికలో ప్రచురించటానికి అంగీకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

ప్రముఖుల దేసంకాలు

ఈ సంఘానికి ఇచ్చిన విరాళాలకు ఆదాయపు పన్నుమినహాయింపు లభిస్తుంది

పునరుద్ధరణ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజవడియార్, లోకసభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ గవర్నర్లు, కేరళ, గుజరాత్, మహారాష్ట్ర ముఖ్య మంత్రులు, కేంద్ర మంత్రులు సందేశాలు పంపారు.

హసన్ పరి పాఠశాల నూతన భవనం

శ్రీ సంజీవరెడ్డిచే శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హనస్‌పర్తి, జులై 7

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల లేబరేటరీ భవనానికి నేడు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. జహీరాబాద్‌నుండి వరంగల్లు వచ్చినప్పుడు శ్రీ ఈ కార్యక్రమంకోసం యిక్కడ కొంతకాలం గడిపారు

సమైక్యతా సాధన సంఘం

జులై 10 న ప్రథమ సమావేశం

న్యూఢిల్లీ, జులై 7

ఇక్కడ విజ్ఞాన భవనంలో జులై 10 వ తేది సోమవారంనాడు జాతీయ సమైక్యతా సాధన సంఘ ప్రథమ సమావేశాన్ని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె ఎల్ శ్రీమాలి ప్రారంభిస్తారు

జాతీయ జీవనంలో భావసమైక్యతను పెంపొందింప చేయడంలో విద్యాబోధన వహిస్తున్న పాత్రను పరిశీలించి భావ సమైక్యతాభివృద్ధి సాధనలో అడువస్తున్న పోకడలను సమీక్షించడానికి గాను వివిధ రాష్ట్రాల విద్యామంత్రులు సమావేశం చేసిన సిఫార్సులపై కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ పదిమంది సభ్యులతో ఈ సంఘాన్ని నియమించింది ఈ సంఘానికి డాక్టర్ సంపూర్ణానంద్ అధ్యక్షత వహిస్తున్నారు

తాను చేసిన పరిశీలన దృష్ట్యా ఈ సంఘం దేశంలోని యువకులు అందును ముఖ్యంగా పాఠశాల, కళాశాల విద్యార్థులు చేపటవలసిన కార్యక్రమాల విషయమై ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది.

బహిరంగస్థలాలలో భిక్షాటనం నిషేదం

ఆంధ్రలో ఎటువంటి కృషిజరగలేదు

న్యూఢిల్లీ, జులై 7

బహిరంగ స్థలాలలో భిక్షాటనను దేశంలోని అనేక రాష్ట్రాలలో ప్రత్యేక చట్టాల ద్వారా నిషేధించారు

పశ్చిమబెంగాల్, మద్రాసు, మహారాష్ట్ర, గుజరాత్, బీహారు, ఉత్తరప్రదేశ్, మైసూరు, కేరళరాష్ట్రాలలో ఇందుకుసంబంధించిన చట్టాలున్నాయి రాజస్థాన్ పంజాబ్, రాష్ట్రాలు చటాలు చేయడానికి పరిశీలనలు జరుపుతున్నాయి

ఢిల్లీలో, బొంబాయి రాష్ట్ర భిక్షాటన నిరోధక చట్టం కాలదిమార్పులలో విస్తరింప చేయబడింది త్రిపుర మణిపూర్, అండమాన్ నికోబార్ లక దీవులు, మిజోరాయి, అమీన్ దీవులలో బిచ్చగాండ్ర సమస్య అంతఎక్కువగా లేదు

పిల్లల అంగవైకల్యం నిరోధక ఆస్పత్రి

జులై 16 న శ్రీ మొరార్జీచే శంకుస్థాపన

హైదరాబాదు, జులై 7

పిల్లల అంగవైకల్యనిరోధక ఆస్పత్రికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి యీ నెల 16 న శంకుస్థాపన చేస్తారు. నిజాం ధర్మనిధినుంచి రు 30 లక్షల ఖర్చుతో యీ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు

ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తి కాగానే దానిని రాష్ట్రప్రభుత్వానికి అప్పగిస్తారు.

బేసిక్ విద్యా సంఘం నివేదిక ప్రచురణ

హైదరాబాద్, జులై 7

బేసిక్ విద్యా సంఘ వ్యవహారాలను పరిశీలించటానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటి నివేదిక ప్రచురించబడినదని, ప్రతులు కావలసినవారు విద్యాశాఖ కార్యదర్శి నుంచి రు 10.60 చెల్లించి పొందవచ్చును.

నాట్లకాలంలోనే వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయం

తృతీయ ప్రణాళికలో గైకొనదలచిన చర్యలపై శ్రీ శ్రీమన్నారాయణ వివరణ

భోపాల్, జులై 7

తృతీయ ప్రణాళికాకాలంలో ఆహారధాన్యాలు, యితర వ్యవసాయోత్పత్తుల ధరలు రైతులకు ప్రయోజనకరంగా ఉండడానికి నాట్లకాలానికి ఎంతోముందుగానే నిర్ణయించడం జరుగుతుందని ప్రణాళికా రచనా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ నిన్న ఇక్కడ మధ్యప్రదేశ్ కాంగ్రెసు శిక్షణశిబిరంలోని శిక్షణార్థుల సమావేశంలో చెల్లడించారు

దేశంలోని వలుపోట్ల ఆహారవస్తువులఅదనపునిలవలను వెలి వాడకందార్ల ప్రయోజనాలు రక్షించబడతాయని, మిగులు ప్రాంతాలలో ఆహారవస్తువుల కొనుగోళ్ళద్వారా ఈ నిలవలు పేకస్తారనికూడా ఆయన చెప్పారు.

అదనపు పరుకును నిలవచేయడంతో లోగడ ఇబ్బందులను పేర్కొని నిలవ సౌకర్యాల పెంపుదలకు తలపెటిన క్రమబద్ధమైన అనేక పథకాల ఫల్ల తృతీయ ప్రణాళికాకాలం అఖరుకు 8-9 మిలియనుటన్నుల ఆహారవస్తువులను నిలవచేయడానికి తోడ్పడగలదని, కేంద్రప్రభుత్వానికి ప్రస్తుతం 2-5 మిలియనుటన్నుల ఆహారధాన్యాలు నిలవచేయడానికి ఏర్పాట్లుఉన్నాయని, తృతీయ ప్రణాళికాకాలంలో 5 మిలియనుటన్నుల ఆహారధాన్యాలను నిలవచేయడానికి సౌకర్యాలు కల్పించబడతాయనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గిడ్డంగుల నిలవ సామర్థ్యం 850,000 టన్నులనుంచి 1 6 మిలియనుటన్నులకు పెంచబడుతుందనికూడా ఆయన చెప్పారు సహకార మార్కెటింగు సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాల గిడ్డంగులలో నిలవసౌకర్యాలు ప్రస్తుతపు 800 000 టన్నులనుండి 2 మిలియనుటన్నులకు పెంచుతారనికూడా ఆయన అన్నారు ప్రభుత్వం వద్దనున్న నిలువలు 5 మిలియను టన్నులవరకూ వున్నాయనీ అందులో 3 మిలియనుటన్నులుగోధుమలు 2 మిలియన్ టన్నుబియ్యమూ నని అన్నారు

ఈ అదనపు నిలవ సౌకర్యాల కల్పనకు తృతీయ ప్రణాళికలో 37½ కోట్ల రూపాయలు కేటాయించబడినవని అందులో 25 కోట్లు కేంద్రప్రభుత్వ గిడ్డంగులకు, 12 కోట్లు కేంద్ర రాష్ట్రప్రభుత్వాల గిడ్డంగుల నిర్మాణ కార్యక్రమాలకు వెచ్చిస్తారనీ, అవసరమైతే అదనపు ధనం సమకూర్చబడుతుందనీకూడా చెప్పారు.

ముఖ్యంగా ఆహారదాన్యాలు, వస్త్రాలు, ఇతర అత్యవసర వస్తువుల ధరల సరీకరణపైనే తృతీయ ప్రణాళికా విజయం ఆధారపడి వున్నదనీ, ప్రభుత్వ వ్యాపారం, ఉత్పత్తిదార్లు, వాడకందార్ల సహకార సంఘాల స్థాపన, మొదలైన చర్యలు అమలుజరుపుతారు

ద్వితీయ ప్రణాళికాకాలం అఖరుకు 1900 సహకార మార్కెటింగు సంఘాలు నెలకొల్పబడినవనీ మరో 600 సంఘాలు నెలకొల్పబడగలవనీ నగర ప్రాంతాలలో వాడకందార సహకారసంఘాలు నెలకొల్పబడగలవనీకూడా ఆయన అన్నారు

కాంగ్రెస్ అభ్యర్థుల నియామకం

1 పేజి తరువాయి

వ్యక్త వున్నదనీ, ఈ ప్రాంతంలో వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పటంతో ఈ ప్రాంతానికి మరింత ప్రాముఖ్యం అబ్బిందనీ, ఈ కళాశాలల భవనాలు పటనానికి అదనపు అందాన్ని సమకూర్చగలవనీ, కొద్ది కాలంలోనే యిక్కడ కాకతీయ విశ్వవిద్యాలయం నెలకొల్పబడటం గూడా జరగవచ్చుననీ శ్రీ సంజీవరెడ్డి వివరించారు

ఈ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి బి రాజు ప్రసంగిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్‌లో విభేదాలు, వర్గాలు నశించాయని పరస్పర సహకార, సహృద్భావాలు యథాతథంగా వున్నాయనీ, సమసమంటంగా కాంగ్రెస్ వాదులు పని చేయటానికి తగిన నాయకత్వం ఏర్పడిందనీ కాంగ్రెస్ అధ్యక్షులకు హామీ యిచ్చారు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి బి కనకరత్నమ్మ కాంగ్రెస్‌లో క్రమశిక్షణ బాగా ఆచరణలో వుండేందుకు అన్నిజాగ్రత్తలూ తీసుకోవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షులకు విజ్ఞప్తిచేశారు

రెండవసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనను ముగించుకొని శ్రీ సంజీవరెడ్డి నేటిరాత్రి న్యూఢిల్లీకి బయల్దేరి వెళ్ళారు ఈ మలి పర్యటనలో మహబూబ్‌నగర్, మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో శ్రీరెడ్డి పర్యటించారు

నగరంలో 59 మంది సంఘ విద్రోహుల అరెస్టు

—:(o):—

శాంతిభద్రతల రక్షణకు పోలీసుల చర్య

హైదరాబాదు, జులై 7

నగర పోలీసులు నిన్నరాత్రి నగరంలోని వివిధ ప్రాంతాలలో మొత్తం 59 మంది సంఘ విద్రోహులను అరెస్టు చేశారు

మూడవ డివిజన్ ప్రాంతంలోని ఒక హోటల్‌కు వ్యతిరేకంగా పోలీసులు కేసు నమోదు చేశారు వ్యభిచార నిరోధకచట్టం 8 వ సెక్షన్ క్రింద ఇద్దరు స్త్రీలను కూడా నిర్బంధించారు

మూడవ డివిజన్ ప్రాంతంలోనే ఇద్దరు విధిరోమియోలను అరెస్టు చేశారు

శాంతి భద్రతల శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ టి వి రాజేశ్వర్ ఆదేశంపై ఈ దాడులు జరిగినవి

శాంతికి భంగం కలిగించేవారికి అమాయకులైన ప్రజలను వేధించేవారికి వ్యతిరేకంగా పోలీసులు క్రమబద్ధమైన విధానంలో చర్యలు గైకొంటున్నారు విధులలోకి విచ్చలవిడిగా పశువులను వదలినట్టివారిపై కూడా చర్యలు గైకొంటున్నారు

ఒకటవ డివిజన్ 9 పశువులను బంజర్ దొడ్డికి పంపారు నగర వీధులలో విహరించే ఆవులు ఎద్దులు రోడ్డు ప్రమాదాలకు కారణభూతమవుతున్నాయి కావు పారాయి వ్యాపారస్తులు 10 మందిపైన, జూదమాడినవారు తొమ్మిది మందిపైన కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు.

ప్రతి గ్రామానికి పాఠశాల, పంచాయితీ, వైద్యాలయం

—:(o):—

ఐదేళ్ళలో సమకూర్చగలమని కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హుజూరాబాదు, జులై 7

"వచ్చే ఐదు సంవత్సరాలల్లో భారతదేశంలోని ఏగ్రామం గూడా పాఠశాల, పంచాయతీ, సహకార సంఘాలు, వైద్యాలయంలేకుండా వుండటం జరగదని" నేటి ఉదయం స్థానిక ప్రీఎక్స్‌టెన్షన్ బ్లాక్‌కు లాంఛనంగా ప్రారంభోత్సవం చేస్తూ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్స్ శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో పంచాయతీ సమితులూ, జిల్లా పరిషత్తులూ, గ్రామ నియంగా పనిచేస్తున్నందుకు సంతృప్తి వ్యక్తపరుస్తూ సంజీవరెడ్డి యిలా అభిభాషించారు "ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకం విజయవంతం కానివాడు భారతదేశంలో ప్రజాస్వామ్య అవరణ పపలీకృతం కాజాలదు, సమితుల, పరిషత్తుల సభ్యులు తమ హస్తాలో వుంచిన, అధికారాలను సక్రమంగా వినియోగిస్తూ ప్రజలకు యితోధిక సేవచేయగలరు అనే అశాభావాన్ని శ్రీ రెడ్డి వ్యక్తపరిచారు.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి వ్యవంగి మా రైతులు ప్రభుత్వాధికారులతో సహకరించినప్పుడే వ్యవసాయికంగా, సాంఘికంగా, పురోభివృద్ధి సాధించే సదవకాశాలుత్పన్న మవుతాయనీ, అధునాతన శాస్త్రీయ విజ్ఞాన మార్గాల ప్రయోగంద్వారా అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించటానికి మార్గాలు సుగమ మవుతాయనీ వెల్లడించారు

"ప్రభుత్వం సహకార పద్ధతుల మీద అన్నిరకాల కుటీర పరిశ్రమలనూ బ్లాకుల స్థాయిలో నెలకొల్పాలని నిశ్చయించిందని రాష్ట్ర లఘు పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మన్ బాపూజీ ఈ సభలో తెలియజేశారు" అవకాశాలు వున్నచోటల్లో ఈ పరిశ్రమలు నెలకొల్పదలచామనీ ప్రజలు ఈ సహకార పరిశ్రమల్లో భాగస్వామ్యం వుచ్చుకోవాలి" అనిగూడా వీరు ప్రజల నుద్బోధించారు

శ్రీ లక్ష్మన్ యింకా యిలా అన్నారు. "సామాన్యులు, బీదవారు సభ్యులుగావున్న గ్రామ పంచాయతీలో భూస్వాములూ సానికంగా తమ ప్రయోజనాల సాధించుకొనేందుకై జోక్యం చేసుకుంటున్నారు దీనివల్ల గ్రామాభ్యుదయానికి చాలా ప్రమాదం వాటిల్లుతున్నది అందుకు ముఖ్య కారణం గ్రామీణ ప్రాంతంలో అధికారం వలుకుబడి ధనికస్వాముల చేతినుండి మొట్టమొదటి సారిగా సామాన్య ప్రజల హస్తగతం కావటమే. దీనితో ఈ భూస్వాములకూ, ధనికస్వాములకూ ఈర్ష్య అసూయలు జనింపాయి, ఈ రకపు మనస్తత్వాలకూ, అభివృద్ధి నిరోధక భావాలకు ఈ పెద్దలు స్వస్తి చెప్పాలి, వీరి దృక్పథంలో మార్పురావాలి,"

మాజీ మంత్రి శ్రీ జె, వి, నరసింగరావు ఉపన్యశిస్తూ నిస్వార్థపరులై నిజాయితీ గల వ్యక్తులకే ప్రజలు ఓటుచేయాలని విజ్ఞప్తి చేశారు, అభ్యర్థుల నియామకం విషయంలో జాతి, కుల, మత, వర్గాల లెక్కలోకి తీసుకోగూడదని వీరభిప్రాయ నివేదన చేశారు,

ఆర్థికశాఖా మాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగూడా ఈ సభలో మాట్లాడిన ప్రముఖుల్లో గలరు,

సభాధ్యక్షులు పంచాయితీ సమితుల, జిల్లా పరిషత్తుల ముఖ్య బాధ్యత ప్రజల ప్రాథమిక అవసరాలు గుర్తించి ఉచిత రీతులో పరిష్కరించటమేనని వాక్రుచ్చారు, "ప్రజా జీవన ప్రమాణాలకు ఉన్నతసాయి కల్పించటం వీరి ప్రముఖ కర్తవ్యం"అనిగూడా వీరు స్పష్టీకరించారు,

సానిక శాసన సభ్యులు శ్రీ పి,వరసింగరావు జిల్లా కలెక్టర్ శ్రీ ముల్లా హుస్సేని జాన్‌వర్‌లు కాంగ్రెస్ అధ్యక్షులకూ, తదితర నాయకులకూ స్వాగతమిచ్చారు,

హుజూరాబాద్ ప్రీఎక్స్‌టెన్షన్ బాకు గత మూడు వెలలుగా అమలులో వున్నది, వేడు శ్రీ సంజీరెడ్డి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు,

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి చొక్కారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది,

చదరంగం పోటీలు

హైదరాబాద్, జులై 7

వై. యం సి ఎ. లో విద్యార్థుల మూడవవార్షిక చదరంగం పందెములు జులై 22 నుంచి ప్రారంభమవుతాయి ఈ పందెములలో పాల్గొన దలచినవారు జులై, 21 లోగా దరఖాస్తులు పంపుకోవాలి ఇతరవివరములకు పి బాపిరాజు టోర్నమెంటు కార్యదర్శి, కేర్‌ఆఫ్ వై. యం, సి ఎ, నారాయణగూడకు వ్రాయవచ్చును

దినోజాకప్ వాలీబాల్

18 వ వార్షిక వై యం సి. ఏ దినోజాకప్ వాలీబాల్ పోటీలు జులై, 17 నుంచి హైదరాబాద్‌లో జరుగుతాయి దరఖాస్తులకు జులై 17 అఖరుతేది ఇతర వివరములకు జి రామచంద్రారెడ్డి, టోర్నమెంటు కార్యదర్శి, వై యం సి ఎ నారాయణ గూడాకు వ్రాయవచ్చు.

మల్టిపర్పస్ పరీక్ష (ఆంధ్రప్రాంతం)

మరికొన్ని ఫలితాలు

Results of the Higher Secondary and Multipurpose School Leaving Certificates, Public Examination, March/April, 1961 (Andhra Area)

Following is the supplementary Provisional list of the results of candidates who appeared for the above mentioned examinations and which were withheld previously The results of the rest of the candidates are still withheld

Andhra University Area

261 Eligible for admission to Higher courses of studies during the Academic year 1962-1963
440 Passed in Part III (Third language — Hindi) only
626 Failed
632 Failed
856 Eligible for admission to Higher courses of studies during the academic year 1962-1963
857 Passed in Parts II and III (Second language — English and third language — Hindi) only

Sri Venkateswara University

1655 Failed
1752 Failed
1755 Passed in Part III (Third language — Hindi) only
1991 Passed in Part III (Third language — Hindi) only
2003 Eligible for admission to Higher courses of studies during the year 1962-63
2004 Eligible for admission to Higher courses of studies during the academic year 1961-62
2131 Eligible for admission to Higher courses of studies during the academic year 1961-62
2150 Passed in Part III (Third language — Hindi) only
2163 Eligible for admission for Higher courses of studies during the academic year 1962-63
2180 Eligible for admission for Higher courses of studies during the academic year 1961-62
2183 Eligible for admission for Higher courses of studies during the academic year 1961-62
2244 Failed
2253 Failed

NOTE —Candidates who have not completed the age of 16 (sixteen) years on the 31st October (of the year of admission to the course) are not eligible for higher courses of study in Andhra and Sri Venkateswara University areas

నేతపరీక్ష ఫలితాలు

The following is the provisional list of successful candidates who have passed in Handloom Weaving Examination held in April, 1961, subject to final confirmation in the Andhra Pradesh Gazette in due course

Lower Grade

FIRST CLASS
No candidate passed
SECOND CLASS
Rajahmundry 25 40
Guntur 49 52 53 63 66 67 69 71 72 76 78
Pullampet 87 106 107 109 111

Higher Grade

FIRST CLASS
Kakinada 140 only
SECOND CLASS
Kakinada 125 127 130 131 138

అణ్వాస్త్రనిషేద సమస్యతోబాటే ఆయుధ విసర్జనపై పరిశీలన

అమెరికాకు పంపిన లేఖలో రష్యా పునరుద్ఘాటన

మాస్కో, జులై 7

అణ్వస్త్ర నిషేధ సమస్యతోపాటే సంపూర్ణ నిరాయుధీకరణ సమస్యను కూడా పరిష్కరించు కోవాలని మరోసారి ప్రతిపాదిస్తూ, రష్యా అమెరికాకు ఒక లేఖ పంపినది

ఈ లేఖను సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో అమెరికా రాయబార లివలిన్ థాంప్‌సన్‌కు బుధవారం నాడు అందజేశారు

జూన్ 17వ తేదీనాడు అమెరికా పంపిన లేఖకు ఇది రష్యా సమాధానం.

ఆ రెండు పత్రాలను మాస్కోలోని సాయంకాల దినపత్రిక ఇజ్వెస్టియా నేడు ప్రచురించినది

అణు, ఉదజని బాంబుల ప్రయోగాలను శాశ్వతంగా మానివేయగలగటానికి మార్గాన్ని సుగమం చేసే తమ ప్రతిపాదనను అమెరికా అంగీకరించ నందుకు రష్యా విచారాన్ని వ్యక్త పరచినది

అమెరికా లేఖలోని అంశాలను పరిశీలించి నట్లయితే నిర్మాణాత్మకమైన ధోరణిలో పరస్పరాభిప్రాయాలను తెలుసుకోవటం కాక అమెరికా సోవియట్ ప్రతిపాదనలకు వక్ర భాష్యం చేయటానికి పూను కొన్నదని, సోవియట్ ప్రతిపాదను గురించి వ్యరమైన ఆరోపణలు చేస్తున్నదని తెలుస్తుందని సోవియట్ లేఖ ప్రకటించినది

న్యూఢిల్లీ, జులై 7

కేంద్ర యంత్ర పరికరాల సంస్థను తెంగుళూరులో స్థాపిస్తారని నేడిక్కడ తెలిపినది.

రామస్వామి ఆనకట్టవద్ద ఆరు మృతదేహాలు

మంగళూరు, జులై 7

దక్షిణ పథంలో వరదల భీభత్సం గురించిన వార్తలు ఎడతెగకుండా అందుతూనే వున్నాయి కృష్ణరాజ సాగర్‌క్రింద నున్న రామసామి ఆనకట్టవద్ద ఆరు మృతదేహాలు కనుపించాయి

దక్షిణ కెనరా జిల్లాలో మరో అర్గురు మరణించారని వార్తలు అందాయి పాడూర్‌లో ఒక ఇంటిలో నల్గురు తలదాచుకున్నారు, ఒక కొబ్బరిచెట్టును కూకటివేళ్ళతోసహా పెనుగాలి పెలిగించడంతో ఆ చెట్టు అ ఇంటిపైపడి కప్పుకూలి అ నల్గురూ మరణించారు పాడూరువద్ద నదిలో ఒక పడవపై నల్గురు ప్రయాణం చేస్తున్నారు ఆపడవ ఈదురుగాలిలో కొట్టుకుపోవడంతో ఆ నలుగురూ మరణించారు వాల్పరాయి వద్ద ఒక అంగడి కూలిపోయిన కారణంగా ముగ్గురు మరణించారు పెగుమాజిలా వద్దనాలాలో కొట్టుకుపోయి నిన్న ఉదయం ఒకడు మరణించాడు,

లావోస్ చర్చలలో మళ్ళీ ప్రతిష్టంభన

లువాంగ్ ప్రబాంగ్ రావలసినదిగా సౌవన్నఫౌమా సౌఫానువాంగ్‌లకు బౌనోమ్ ఆహ్వానం

బాన్ నోమ్, జులై 7

రాజకీయ, సైనిక సమావేశాలలో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం పరిశీలకులను పాల్గొననివ్వటానికి తటస్థవర్గం వారు, కమ్యూనిస్టులనుకూల పథెట్‌లావో వర్గంవారు నిరాకరించటంతో లావోస్ త్రైపాక్షిక చర్చలలో ఈరోజు ఉదయం ఇక్కడ మళ్ళీ ప్రతిష్టంభన ఏర్పడినది.

ఈ వైఖరిని నియంత్రియేతర ప్రభుత్వప్రతినిధి వర్గంవారు వ్యతిరేకించారు. అంతర్జాతీయ పరిశీలకులను అన్ని సమావేశాలలోను పాల్గొనివ్వాలని బౌనోమ్ పక్ష ప్రతినిధి వర్గం అభిప్రాయం వేటపడయిన సమావేశంలో మూడు వర్గాలవారు పర్యవేక్షకసంఘ ప్రతినిధులు తమ కంలో పథెట్ లావో ఆక్రమణలో ఉన్నప్రాంతాలలో పర్యవేక్షక సంఘం చేయవలసిన పనులగురించి చర్చ జరుపుతారని అశించతం జరిగినది.

ఇందుకు బదులుగా నియంత్రియేతర ప్రతినిధులుగా కుమారుడు బౌనోమ్ పంపిన లేఖను తటస్థ, కమ్యూనిస్టు అనుకూల ప్రతినిధివర్గాలకు అందజేశారు ఈ లేఖలో బౌనోమ్ సౌవన్నఫౌమా, సౌఫానువాంగ్‌లను త్రైపాక్షిక సంతత్వరలో లువాంగ్ ప్రబాంగ్ రావలసినదిగా ఆహ్వానించారు.

ఇదిలా ఉండగా పక్షేపటూ వేళం సోమవారంనాడు జరుగుతుంది. అప్పుడు పర్యవేక్షకసంఘ పరిశీలకులు పాల్గొనే విషయం తరిలిస్తారు,

మహబూబ్‌నగర్ పరిషత్తు ప్రగతి

మహబూబ్ నగరం జులై 6

ఇరవైఒమ్మిది మందికి పడక సౌకర్యాలతో మహబూబ్ నగరంలో నున్న హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో నైతేనేమి, జిల్లాలోని వివిధ తాలూకా కేంద్రాలలోనూ, ఇతర ముఖ్య పట్టణాలలోనున్న 18 ఆసుపత్రులలో నైతేనేమి వైద్యోపకరణములకు కొరత పడడిది హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో కూడా రోగనిరాకరణ చేయడానికి ఎక్స్‌రే లేబరేటరీ మొదలైన సౌకర్యాలు లేవు చెవి, ముక్కు, గొంతు, కండు, దంత వ్యాధులూ, కుష్ఠు మొదలైన చర్మవ్యాధులకూ సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్సకు కూడా యీ ఆసుపత్రిలో వసతులు లేవు కాబట్టి ఇటి జబ్బుల చికిత్స కొరకు ఇక్కడి వారు, హైదరాబాదు నగరానికి వెళ్లవలసి వచ్చేది ఈ జిల్లాలో అన్ని ఆసుపత్రులలోనిది కలిపి మొత్తం 204 మందికి మాత్రమే పడక సౌకర్యం ఉంది అంటే ఇక్కడి జనాభాలో వెయ్యికి 0 10 మందికి మాత్రమే యీ వసతి లభిస్తుందన్నమాట రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోల్చి చూచినప్పుడు ఇది చాలా తక్కువ.

ఆంధ్ర ప్రదేశ్ ఆవతరణానంతరం ఆరోగ్య, వైద్యంశాఖల విభజనానంతరం అన్ని విషయాలలోనూ శీఘ్రాభివృద్ధి జరిగింది ఆసుపత్రులలో పడకల సంఖ్య పెంచారు దానితో ఆసుపత్రుల సిబ్బందిసంఖ్య బడ్జెటు వసతులు పెరిగిగాయి ఫలితంగా రోగపీడితులకు ఇతోధికవైద్య సౌకర్యాలు సమకూరాయి

తృతీయ ప్రణాళికా కాలంలో తెరవబడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయడానికి 36మందికి మంత్రసానితనంలో శిక్షణఇచ్చే పథకం మంజూరైనది.

1957-58 వ సంవత్సరంలో మంజూరైన కుటుంబనియంత్రణ కేంద్రాలు కొండగల్. వారాయణపేటలలో పనిచేస్తున్నాయి. వీటిలో ఒక్కొక్క దానికి ఆరు తిప్పు కేంద్రాలు అనుబంధంగా ఉన్నాయి ఇవి చికిత్స సర్వే పనులు జరుపుతున్నాయి.

ఇంజనీరింగ్ డిప్లొమా పరీక్షలఫలితాలు

The following are the Roll Numbers of candidates who have been provisionally declared successful in the Diploma Examinations in Civil/Electrical/Mechanical and Automobile Engineering under old regulations of Telangana area conducted by the State Board of Technical Education and Training, Hyderabad (A P) in May, 1961 —

DIPLOMA IN L.C.E.

First Class — Roll No 34 only
Second Class — Roll Nos 3 4 15 21 23 24 26 27 39 48 49 50 51 58 59 60 61 62 63 68 69 72 74 and 75
Third Class — Roll Nos 13 14 17 18 19 22 25 28 29 30 46 52 53 54 55 56 57 71 and 76

DIPLOMA IN L.E.E.

Second Class — Roll Nos 79 81 91 92 93 94 99 108 and 112
Third Class — Roll Nos 89 90 95 96 98 100 01 09 11 and 13

DIPLOMA IN L.M.E.

Second Class — Roll Nos 116 28 39 40 48 and 61
Third Class —Roll Nos 137 43 45 46 47 49 and 62

DIPLOMA IN L.A.E.

Second Class — Roll No 172 only
Third Class — Roll Nos 169 170 171 and 173

The following candidates have failed in ONE or TWO subjects only and are allowed to re-appear in these subject(s) in which they have failed —

DIPLOMA IN L.C.E.

FAILED IN ONE SUBJECT ONLY

Estimating and Costing (Civil) Roll Nos 2 12 16 45 and 66
Overseers' Duties and Accounts Roll No 8 only
Public Health and Irrigation Roll Nos 9 and 47
Theory of Structures Roll No 33 only

FAILED IN TWO SUBJECTS ONLY

Public Health and Irrigation and Overseers' Duties and Accounts Roll No 5 only
Mathematics and Overseers' Duties and Accounts Roll Nos 6 and 10
Mathematics and Public Health and Irrigation Roll No 32 only
Public Health and Irrigation and Errection of Plant Machinery (Sessional) Roll No 36 only
Mathematics and Estimating and Costing (Civil) Roll No 41 only

DIPLOMA IN L.E.E.

FAILED IN ONE SUBJECT ONLY

Strength of Materials Roll No 80 only
Theory of Machines Roll No: 83 only
Electrical Technology: Roll No 85 only
Estimating and Casting (Electrical) Roll No 110 only

FAILED IN TWO SUBJECTS ONLY

Mathematics and Strength of Materials Roll No 77 only
Mathematics and Electrical

ముస్లిం మహాసభకు కాంగ్రెస్ ప్రేరేపణ

—:(o):—

సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ్ ఆరోపణ

అలహాబాద్, జులై 7

రాబోయే ఎన్నికలలో ముస్లిం ఓట్లు సంపాదించటానికి ఇటీవల జరిగిన ముస్లిం మహాసభను కాంగ్రెస్ ప్రేరేపించిందని అఖిలభారత సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ సింగ్ ఆరోపించారు.

హైదరాబాదులో జరిగే కార్యవర్గ సమావేశానికి హాజరయేందుకు వెళుతూ రైల్వే ప్లేట్‌ఫారంపై విలేకరులతో శ్రీ రాజ్ నారాయణ్ సింగ్ మాట్లాడారు

కాంగ్రెస్ వ్యాపారణ కోల్పోతున్నదనీ, అందువల అధికారం నిలబెట్టుకోవేందుకు ఓటు సంపాదించే కార్యక్రమాన్ని చేపట్టిందనీ అన్నారు.

కేవలం యీ ముస్లిం మహాసభతోనే కాంగ్రెస్ సంతృప్తి చెందదనీ ఇంకా అడుగు ముందుకు పోయి ముస్లింలీగు ఏర్పాటయేందుకు కోడ్పడుతుందని అన్నారు. దేశ ఐక్యతకు విచ్ఛిత్తి కలుగ చేసే ధోరణిలో కాంగ్రెస్ వ్యవహరిస్తున్నదన్నారు.

హిందూ మహాసభను ఏర్పాటు చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను విరిపిస్తూ. ఇది ముసింహుమహాసభ కన్నా వ్యవహార కరమైన లక్ష్యం అన్నారు హిందువులు అల్పసంఖ్యాకులు కాకపోవటం వల్ల హిందూ మహాసభను ఏర్పాటు చేయవలసిన అవసరం లేదన్నారు.

ధరలు

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, జులై 7

(వ్రతి రెడీ (క్వింటలీధర)

జులియన్	
వెండి రెడి	200.00
పాయిదా	202-10
బంగారం రెడీ	121.45
పాయిదా	119.70
పసరన్	94 25

వ్రతి మార్కెటకు వేడు పెలవు.

మానెగింజలు (వాయిదా)

తుదుదాలు (పె)	178 50
(మా)	178 50
అవిశె (పె)	40 12
(వ్రతి గింజలు (పె)	95.50

మాని గింజలు (రెడీ)

వేరుపెసగ పెదవి	54 00
,, (నిజాం)	55 75
కోరమాండల్	55 72
అవిశె (పెదవి)	39 25
(చిన్నవి)	37-25
ఆముదాలు (మద్రాసు)	35 50
(పెదవి)	34 12
వేరుశనగ మాని,, (రెడీ)	22 90
అవిపెనూని (రెడీ)	18 00
ఆముదం మొదటి పటు	16.50
రెండవ రకం	15.90
కొబ్బరి మాని	25 25
కర్పూరం (రెడీ)	28 50
లవంగాలు (,,)	880.00
మిరియాలు (,,)	222.00
పాదరసం (,,)	2600.00
జాజి (తుక్కు)	220.00
సీసం	175.00
తుత్తునాగం	162 00
తగరం	170-00
150 డి ఇటలీ	17-68
120 డి ,,	17.68
150 డి జపాను	18-78
120 డి జపాన్	18.76

కాంగో పార్లమెంటు సమావేశం

త్వరలో జరిగే సూచనలు మృగ్యం

లియోపాల్డ్‌విల్లి, జులై 7

కాంగో పార్లమెంటు వునక సమావేశానికి అడ్డువచ్చే అన్నీ అడ్డంకులనూ ఒక అసాధారణ శాసనం చేసి శ్రీ కసవుబు తొలగించిన్నా జులై 15 అనంతరం పార్లమెంటు సమావేశం జాగలదనే హామీ ఏమీ కానరావడం లేదు.

సంయుక్తంగా అంగీకరించి పార్లమెంటు ప్రథమ సమావేశానికి తేదిని నిర్ణయించవలసిన బాధ్యతను పార్లమెంటు ఉభయ సభల మతీ అధ్యక్షులకు ఆయన అప్పగించారు అ అధ్యక్షుల పదవీకాల పరిమితి జూన్ 21 తో ముగిసింది.

నగరంనుంచి మద్రాస్ బొంబాయిలకు అదనపు రైళ్లు

తృతీయ ప్రణాళిక ప్రతిపాదనలు

హైదరాబాదు, జులై 7

తృతీయ వ్రణాళికలో సెంట్రల్ రైల్వేకు సికిందరాబాదు విభాగంతో కూడా రు. 137 56 కోట్లు మంజూరు అయినట్లు తెలుసున్నది.

ఈ వ్రణాళికా కాలంలో బొంబాయి-సికిందరాబాదుల మధ్య, హైదరాబాదు-మద్రాసుల మధ్య ఒక ఎక్స్‌ప్రెస్సునూ, బొంబాయి-విజయవాడల మధ్య వారానికి ఒకసారి జనతా ఎక్స్‌ప్రెస్సును. భాంద్వా-కాచిగుడాల మధ్య ఒక అదనపు ప్యాసింజరునూ ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా నడపాలని అనుకుంటున్నారు.

ఈ వ్రణాళికలో అధికంగా ఉత్పత్తి చెందే సిమెంటు, ఎరువులు, బొగ్గును ఎగుమతులు చేయటానికి అదనపు రైళ్లను నడపాలని కేంద్ర రైల్వే నిశ్చయించినట్లు ఒక వివరణ కర్త తెలిపారు.

రెండవ పంచవర్ష వ్రణాళికలో వాడి-సికిందరాబాదు, కాజీపేట-హైదరాబాదు, కాజీపేట-బల్లార్షా, సికిందరాబాదు-మహబూబ్‌నగర్‌ల మధ్య అదనపు ప్యాసింజరు బళ్ళనూ, ఆంధ్రవ్రదేశ్ అవతరణ ఫలితంగా ఆంధ్ర ప్రాంతానికిగూడా అదనపు బళ్ళను వేశారని, వీటికి రెండు కోట్ల రూపాయలు వ్యయమైందనీ వీరు తెలిపారు.

మద్రాసు, జులై 6

6 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగల ధర్మల్ పవర్ స్టేషన్ ఒకటి మద్రాసులో ప్రైవేట్ రంగంలో నెలకొల్పుతున్నారు. రెండేళ్ళలో ఇది సిద్ధంకాగలదట.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులో పరిస్థితులు

—:(o):—

కరాచీకి శ్రీ మొరార్జీ సవాలు

శ్రీనగర్, జులై 7

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులోని పరిస్థితులను, భారతదేశంవైపున ఉన్న కాశ్మీరు పరిస్థితులను పోల్చి చూడమని శ్రీ దేశాయ్ పాకిస్తాన్‌ను సవాలు చేశారు.

పాకిస్తాన్ ఎంతగా ప్రేరేపించినా కాశ్మీరు భవిష్యత్తు పై భారతదేశానికి అచంచల విశ్వాసమున్నదని కేంద్ర అర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ జరిగిన జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

పాకిస్తాన్ ఏంచెప్పినా భారతదేశం బలంకాని విశ్వాసం కాని తగ్గలేదన్నారు.

అయితే పాకిస్తాన్ గుర్తిగా భారతదేశంపై దూషణావర్షం కురిపిస్తున్నదన్నారు.

ఇంతచేసినా భారతదేశం కాశ్మీరుపై సూటిగా మాట్లాడుతున్నదనీ, దానికి పాకిస్తాన్ హర్షించాలనీఅన్నారు కాశ్మీరు భవిష్యత్తు పై భారతదేశ ప్రజలలో ఒకప్పుడు భయాందోళనలు ఉన్నాయి. కాని నేడు అలాంటి వేవీ లేవన్నారు శ్రీ దేశాయ్.

అరాజక చర్యలద్వారా, బాంబు ప్రేలుళ్ళ ద్వారా, దుష్ప్రచారం ద్వారా కాశ్మీరు పరిస్థితులలో అల్లకల్లోలం తెప్పించి, కాశ్మీరులో ప్రజాస్వామ్యం పనిచేయడం లేదని చూపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు ఇలాంటి పద్ధతులవల్ల భారతదేశ ప్రజలుకాని, కాశ్మీరు ప్రజలుకాని ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రజలు అందోళన చెందితే దేశ ఐక్యతకే భంగం వాటిల్లుతుందన్నారు.

అంతకుపూర్వం కాశ్మీరు ప్రధాని బక్షీ గులాంమహమ్మద్ మాట్లాడుతూ కాశ్మీరు పారిశ్రామికాభివృద్ధి చేయలో ఉన్నదన్నారు.

కాశ్మీరు పరిహద్దులకు చైనా, పాకిస్తాన్‌ల వ్రమాదం ఉందని కాశ్మీరు దురించక పోలేదనిఅన్నారు.

బిజెర్టాలో ప్రెంచి నౌకాస్థావరం

—:(o):—

ఖాళీచేయక పోతే యుద్ధం తప్పదని టునీషియా హెచ్చరిక

ట్యూనిస్, జులై 7

బిజెర్టాలోని ఫ్రెంచి నౌకా స్థావరం నుంచి ఫ్రెంచివారి నందరినీ ఖాళీ చేయించేందుకు టునీషియా ప్రజలంతా యుద్ధానికి సంసిద్ధంగా ఉన్నారని టునీషియా అధికార వార్తా సంస్థ నిన్న హెచ్చరించింది.

5 వందు టునీషియను ఓపిక పట్ట ఉన్నారనీ, కాని ఫ్రెంచి వారు నిర్బంధంగా తమ బలాన్ని ప్రదర్శిస్తే దానిని ఎదుర్కొడానికి సిద్ధంగా ఉన్నామనీ ఆ వ్రకటనలో అన్నారు

అల్జీరియా వ్రజల పోరాటానికి టునీషియా వ్రజల పోరాటానికి సామ్యమున్నది.

వ్రజల అనుమతి లేకుండా బాధ్యత గల ప్రభుత్వాలు నిర్బంధంగా ఇతర ప్రాంతాలను ఆక్రమిస్తే ఉత్తర ఆఫ్రికా, ఫ్రాన్సుల మధ్య సంబంధాలలో విపరీత పరిణామాలు సంభవించ గలవని యీ హెచ్చరికలో అన్నారు.

ఉత్తర అటాంటిక్ ఒడంబడికపట్ట తమకున్న బాధ్యతలను నిర్వర్తించేందుకు ఫ్రెంచివారు బిజెర్టాలో తమ స్థావరాన్ని నిలబెట్టుకోక తప్పింది కాదని ఫ్రాన్సు చేస్తున్న వాదనను టునీషియా వ్యాఖ్యాత నిరాకరించారు.

"స్వేచ్ఛా వ్రపంచం రక్షణ" సాకుతో బిజెర్టా ఆక్రమణ కొనసాగితే టునీషియా తన విదేశాంగ విధానాన్ని పునః పరిశీలన చేయవలసి వస్తుందని ఆయన తెలియచేశారు.

హైదరాబాదు, జులై 7

హామామ్ సబ్బును అధికంగా అమ్మిన అంగళ్ళ వారికి కానూ అయిలకంపెనీ వారు హామాయత్ నగర్‌లోని 48 మందికి బహుమతులు వ్రసాదించారు.

Printed by K. R. Pattabhiram B.A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K. R. Nandagopal I.M.E.E. for the Proprietors "Andhra Bhoomi" Editor: P. Nageshwara Rao.

సాంకేతిక విద్యా విస్తరణ

—:(o):—

పారిశ్రామికీకరణ అవసరాలకనుగుణ్యంగా జరగాలని కేంద్రమంత్రి కబీర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 7

సాంకేతికవిద్యా విస్తరణ పథకాన్ని రూపొందించేటప్పుడు పారిశ్రామికీకరణను దృష్టియందుంచుకోవాలని కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల, శాస్త్రీయ పరిశోధన మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ అన్నారు.

సాంకేతిక విద్యా మండలి 14 వ వార్షిక సభలో వ్రసంగిస్తూ శ్రీ కబీర్ ఇంకా ఇలా అన్నారు: "ప్రణాళికావనరాలను తీర్చగలిగే సాంకేతిక విద్యను విస్తరించ వేయడమే మన మెదుర్కొంటున్న సమస్య. ఈ సమస్యను పరిష్కరించేటప్పుడు వ్రస్తుతావనరాలను మాత్రమే గణనలోకి తీసుకోకూడదు. దేశ పారిశ్రామికీకరణను దృష్టియందుంచుకోవాలి. పారిశ్రామికీకరణను త్వరితగతిన జరిగించ వేసిలా సాంకేతిక నిపుణులిని తయారు చేసుకోవాలి. శాస్త్రీయ విజ్ఞాన రంగంలో మా సాంకేతిక విజ్ఞాన రంగంలోనూ సంభవిస్తున్న పరిణామాల ప్రభావం మన సమాజంపై పడక మానదు,

భావాలు, విశ్వాసాలు, విలువలు పరిణామం చెందుతున్నాయి. ఈ నూతన పరిణతుల కనుగుణ్యంగా పండే సాంకేతిక విద్యా విస్తరణ పథకాన్ని మనం రూపొందించుకోవాలి.

త్రివిధమైన సమస్య

"సాంకేతిక విద్యలో ఉన్నత వ్రమాణాలను స్థాపించవలసిన సమస్య త్రివిధమైనది. అధ్యాపకులు పరికరాలు భవనాలు ఈ మూడూ ఆ సమస్య యొక్క మూడు రూపాలు విదేశీ మారక ద్రవ్యం భారతవలసి కావలసినవన్ని పరికరాలను దేశంలోని సాంకేతిక సంస్థలు సమకూర్చుకోలేక పోతున్నాయి. తృతీయ ప్రణాళికా కాలంలో విదేశీ మారక ప్రద్రవ్యం ఎక్కువగా లభ్యమయ్యే సూచన లేమీ కానరావడంలేదు. సాంకేతిక సంస్థలు దిగుమతులపై ఆధారపడకుండా విడిభాగాన్ని స్వదేశీ వస్తువులను ఉత్పత్తి చేయడానికి కృషిచేయాలి.

సాంకేతిక విద్యాభివృద్ధికి తృతీయ వ్రణాళికలో కోట్ల మొత్తాలనే కేటాయించారు. కనుక భవనాల నిర్మాణం పై అధికంగా ఖర్చులు పెట్టరాదు. పెద పెద భవనాలను ప్రాచీన శిల్ప పద్ధతులలో నిర్మించడం మానుకోవాలి. తక్కువ వ్యయంతో ఆధునికంగా భవనాలను నిర్మించుకోవాలి.

వెంకటగిరి సమితిలో నిర్బంధ విద్య

పాఠశాలలు రెట్రెంచుచేయడానికి యోచనలు

నెల్లూరు, జులై 7

నిర్బంధ ప్రాథమికవిద్యావిధానం క్రింద వెంకటగిరి సమితి ప్రాంతంలో 3284 మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లటం ఆరంభిస్తారు 25 మంది ఉపాధ్యాయులను క్రొత్తగా నియమిస్తున్నారు. ఉపాధ్యాయుల వేతనాలు, అలవెన్సులకు రు. 18,885లు. బోధనా పరికరాల నిమిత్తం రు. 3750 లు ఖర్చుకాగలదని అంచనా వేశారు.

ద్వితీయ ప్రణాళిక పూర్తయేనాటికి యీ సమితిలో 110 పాఠశాలలు పని చేస్తున్నాయి. తృతీయ వ్రణాళికలో వీటిని రెట్టింపుచేయాలని ఆలోచిస్తున్నారు. ప్రభుత్వ వసాయంతో ఇప్పటికి 4 మధ్యాహ్నభోజన కేంద్రాలు నడుస్తున్నాయి. గ్రామీణులనుంచి వసూలుచేసిన ధాన్యంతో యీ ఏడు మరో అయిదారు కేంద్రాలను నడిపిస్తారు.

వర్షాల వల్ల 6 గురి మరణం

దక్షిణ కెనడా జిల్లాలో సంఘటన

మంగళూరు, జులై 7

దక్షిణ కెనరా జిల్లాలో భారీవర్షాల వల్ల తుపాను గాలివల్ల ఇంతవరకు 6గురు మరణించినట్లు దక్షిణ కెనరా డివ్యూటీ కమిషనరు శ్రీ పి. జి పద్మనాభన్ ప్రకటించారు.

ఇందులో 4 గురు వరదలలో మునిగి చనిపోయారు. మిగిలిన ఇద్దరు ఇండు కూలి చనిపోయారు

కూందపూరు తాలూకాలో నది ఒడ్డుపై నిర్మించబడిన పూరిపాకలన్నీ నేలమట్టమయినాయి.

వంతెనలు కూలిపోవటంవల్ల, వరదలవల్ల బార్కూరు-సంపాజి హట్టుపై ట్రంకురోడ్డును మూసివేశారు. దీని ఫలితంగా 600 లారీలు చనిపోటలు లేక నిలిచిపోయాయి.

నగరవార్తలు

హైదరాబాదు, జులై 7

నగర పౌర న్యాయాధికారి మాజీ నీరసుడు శంకరీకు రెండువుర సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు అనేక దొంగ తనాలు చేశాడనే అభియోగంపై ఈ శిక్ష విధించడం జరిగింది.

పోయిన దొంగ సొత్తును ఇతని వద్ద నుండి పోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఎ. లచ్చయ్య ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.

* * *

హైదరాబాదు, జులై 7

హైదరాబాదు నగరంలో కాంట్రాక్టులు పనికార పద్ధతిపై ఇవ్వాలని విభుత్వాన్ని కోరటానికి ఆంధ్రవ్రదేశ్ ఎక్సైజు కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఇక్కడ జరిగిన సమావేశంలో నిర్ణయించింది

వేతన నిరాయిక సంఘాన్ని నియమించాలని కూడా ఈ సమావేశంలో తీర్మానించారు.

ఈ సంఘానికి శ్రీ వెంకటస్వామి అధ్యక్షుడుగానూ, శ్రీ బుచ్చయ్య కార్యదర్శిగానూ ఎన్నికయ్యారు.

* * *

శ్రీ ఎస్ శేషాచార్యులు అధ్యక్షత న సమావేశమైన నవయువక మండలి వారు పురపాలక సంఘ సభ్యుడు శ్రీ మహేంద్రజీ మరణానికి సంతాప తీర్మానం చేశారు.

గన్‌ఫౌండ్రి రఘునాథ్‌మల్ ధర్మశాస్త్రి కాంపౌండు శ్రీ ఎస్ రివర్తు మరణానికి కూడా సంతాప తీర్మానం చేశారు

నగరంలో నేడు

ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెస్ విజయంతో అధికారంపైకొస్తా సోషలిస్టు నాయకుడు శ్రీ కిషన్ పట్నాయక్ సీతారం పేటలోని సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యాలయంలో సాయంకాలం 6 గంటలకు ప్రసంగిస్తారు.

కాంగ్రెస్‌లో ముఠాతత్వం

శ్రీ గుప్తా ప్రకటన

లక్నో, జులై 7

"ఉత్తర ప్రదేశ్ లోని కాంగ్రెసలో ముఠాతత్వం- పెరిగిపోతున్నదనడం కుదిరేపాటు. ఇలాంటి అభిప్రాయం కలిగి ఉన్నవారంతా యథార్థ ప్రపంచంలో నివశించడానికి ప్రయత్నం చేయాలి" అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా నిన్న విలేకరులతో అన్నారు జిలా సాయిలో కాంగ్రెస్ వాదులపట్ట విచక్షణ చూపుతున్నట్లు ప్రత్యర్థివర్గంవారు అంటున్న దానిలో సత్యమున్నదా అని విలేకరులు అడుగగా "ఇలాంటి విచక్షణ ఉన్నదనే వారు అభిప్రాయ అడుతున్నారు" అని శ్రీ గుప్త అన్నారు.

తను అధ్యక్షుడైన తర్వాత ప్రదేశ్ కాంగ్రెస్‌లో ఐక్యతను సాధించ కలిగారా అని ప్రశ్నించగా, శ్రీ గుప్త ఇలా అన్నారు: నేను అధ్యక్షుడ అయిన తరువాత ఏ నిరయిం జరిగినా ఏకగ్రీవంగానే జరుగుతున్నది కార్యవర్గం 8 సారు సమావేశమైంది పార్లమెంటరీ బోర్డు 7 సారు సమావేశమయింది ఈసమావేశాలన్నింటిలోను ఏకగ్రీవంగానే నిర్ణయాలు జరిగాయి."

రిపబ్లిక్ దినోత్సవ ప్రభల నమూనాలు

హైదరాబాద్, జులై 7

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఢిల్లీలో జరిగే ఊరేగింపులో రాష్ట్రం తరపున పాల్గొనే వ్రజకు ఉత్తమ నమూనా సమర్పించినవారికి రాష్ట్ర వ్రభుత్వం రు. 500 బహుమానం ఇవ్వటానికి నిర్ణయించినది, రెండవ బహుమతిగా రు. 250, రు. 50 ల రెండు అదనపు బహుమతులు కూడా ఇస్తారు. నమూనాల సమర్పణకు ఆగష్టు 31 వరకు గడువు ఉన్నది వివరాలకు: ప్రిన్సిపాల్, వ్రభుత్వ లలితకళల, వాస్తుశాస్త్ర కళాశాల, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ చిరునామాకు వ్రాయవచ్చును.

విజయవాడ విద్యాలయాల్లో రద్దీ

—:(o):—

6వ తరగతి ప్రవేశానికి విద్యార్థుల ఇక్కట్లు

('ఆంధ్రభూమి' వ్రతినిధి)

విజయవాడ, జులై 7

ప్రవేశ పరీక్షకు హాజరయిన 2 వేలకు పైగా విద్యార్థులలో, వడపోత పోయగా 1450 మందికి మాత్రం ప్రవేశం లభించింది.

ఇక్కడ మొత్తం 5 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిలో 2వేలమందికి సానం లేకపోవడంవల్ల పాఠశాల అధికారుల ఒక మాదిరేవన్ పోరును నియమించి కొంత వడపోత పోశారు.

విజయవాడ జనాభా రెండున్నర లక్షలున్నది. కాని ఉన్నవి 5 పాఠశాలలు.

ఇందులో మూడింటిని పురపాలక సంఘం నిర్వహిస్తున్నది. మిగిలిన రెండిని ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్నాయి. ఒక హరిజన ఉన్నత పాఠశాలకూడా ఉన్నది. రెండు బాలికోన్నత పాఠశాలలున్నాయి. వాటిలో 600 మంది బాలికలు ప్రవేశ పరీక్షకు హాజరుకాగా 290 మందికి మాత్రమే స్థానాలు లభించాయి.

ఇకపోతేకూడా పురపాలకోన్నత పాఠశాల పరిస్థితి సంతృప్తి కరంగా లేదు. స్థలంబాలక క్రింది తరగతుల వారిని పూలిపాళ్లలో కూర్చోపెడుతున్నారు. వరాణాలంలో ఒకవైపునుంచి వలిగాలి విస్తుంటే పిల్లలస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.

ఇందులో రెండు ఉన్నత పాఠశాలలకు పరిశోధనాగారాలు (లేబరేటరీలు) లేవు, మూడవ దానికి బాలికలన్ని పరికరాలు లేవు.

పెకండరీ విద్యా సంఘం నిబంధనల ననుసరించి విద్యా శాఖాధికారి మిడిల్ స్కూలు క్లాసులను విభజించమని కోరారు. కాని హెడ్మాస్టర్లు జాగ్రత్తగా పరిశీలించి మిడిల్ స్కూలు క్లాసులను తమ పాఠశాలలో ఉంచటానికి నిశ్చయించారాన్నారు.

ఇక్కడ ఇలా చేయకపోతే పాఠశాల విద్యార్థుల సంఖ్య వడిపోయి వారికి లాయిబ్రేరీ ఖర్చు అలవెన్సు పోతుందని భయపడ్డారు.

మిడిల్ స్కూలు క్లాసులను వేర్పరిచేందువల్ల హైస్కూలు సంఖ్య 2వేల వరకు ఉంటుంది.

ప్రయివేట్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కూడా స్థలాభావంవల్ల హైస్కూళ్ళలో ప్రవేశం ఇవ్వలేదు

ప్రతి పాఠశాలలోను 6 వ తరగతి సంఖ్య 250 800 మధ్య ఉన్నది. ఈ తరగతిని అరేడు సెక్షన్లుగా విభజించవలసి వస్తున్నది.

దినికితోడు ఉపాధ్యాయులకొరత ఉంది

ఏజంట్లు కావలెను

మంచి నిబంధనలపై 196 క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయడానికి ఏజంట్లు కావలెను. ప్రిమియర్ క్యాలెండర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ 503, కల్బాదేవి రోడ్, బొంబాయి-2 లేక పాన్వార్ హూవా బిరువామాకు వ్రాయండి



సోల్ ఏజంట్లు దాదా అండ్ కో, 86, నెనియప్పనాయక్ వీధి, మద్రాస్-3

ఉయ్యూరులో పాలిటెక్నిక్

—:(o):—

జిల్లా పరిషత్తుచే ఉపసంఘ నియామకం

ఇందరు, జులై 7

ఉయ్యూరులో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడానికి గల సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కృష్ణా జిల్లా పరిషత్తు ఒక ఉపసంఘాన్ని నియమించింది. దానిని వ్యవహారంగంలో అయినా వారి లేక వ్రభుత్వ రంగంలో అయినవారే నెలకొల్పు దలచారు.

ఈ ఉప సంఘం తమ నివేదికను 3 నెలల్లో అందచేయాలన్నారు.

ఇటీవలి ఇక్కడ పాలిటెక్నిక్‌ను విజయవాడకు మార్చిన వంగతి పాఠకులకు విదితమే.

రుచికి ప్రథమ స్థానం...
అమెరికన్ క్లబ్
సిగరెట్లు

రుచికి ప్రథమస్థానం

"అమెరికన్ క్లబ్" సిగరెట్లు క్రొగినపుడు పొగంగా పోయి గూర్చే పొగ పీల్చగలుగు మేరకైనకు పొగాకులు పేరు దార్చు బదిలా జాగ్రత్తగా తయారు చేయబడినవి "అమెరికన్ క్లబ్" మరకలుగా స్వచ్ఛంగా దాగా ఉంటుంది

అన్నింటికంటి పొడుగు

"అమెరికన్ క్లబ్" సిగరెట్లు దూరా ఇతర మంచి సిగరెట్లకన్నా కలిగించగలవు అంటే, మన శక్తిని వాడకుండా పొడుగుపొడుగు కలిగి ప్రతి 20 సిగరెట్లు పెట్టెకు మీకు అదనంగా ఒకటి లాగుదన్నమాట

వదుమచేయబడిన వర్జీనియా

ఆ పేరుకం పొగాకుల జాగ్రత్తగా ఏరి విపులంగా కోయగా వదుమచేసి "అమెరికన్ క్లబ్" సిగరెట్లు తయారుచేస్తారు ఒకటి కాల్చి చూడండి— అసలు క్రొగంత దాని విశిష్ట మీకే తెలుస్తుంది.

అమెరికన్ క్లబ్ పొడుగుపాటి వర్జీనియా సిగరెట్లు ...

అలెన్ & జింటర్స్ రిచ్‌మండ్, వర్జీనియా, యు.యస్.ఎ. వారి సక్సెసర్లు తయారుచేసినవి.

ఇప్పుడు ఇండియాలో తయారు — 10 సిగరెట్లు 00 నయాపైసలు.

AC-4-78

మహబూబ్‌నగర్ ఏజన్సీ

తే. 10.7-61 నుండి మా దినపత్రికలు "ఆంధ్రభూమి". "దక్కన్ క్రానికల్" మహబూబ్‌నగర్‌లో విక్రయించుటకుగాను నేషనల్ బుక్‌సాల్ ప్రొప్రయిటరు శ్రీ సయ్యద్ సియాజుద్దీన్ అహమదుగారిని ఏజంటుగా నియమించడమయినది. పాఠక మహాశయులు వారి కాపీలను పైనుదహరించిన ఏజంటు వద్ద నుండి పొందగలరు.

జనరల్ మేనేజరు

నేడే చూడండి! నేడే చూడండి!!

కె. పి. ఆర్. ప్రొడక్షన్స్ వారి

కన్న కొడుకు

జగ్గయ్య, దేవిక, రామకృష్ణ, కృష్ణకుమారి, రమణారెడి, రాజబాల, భానుదేవి, హేమలత, కె. వి. యస్ శర్మ, డాక్టరు వరామకృష్ణ, బాలకృష్ణ, పేకేటి

దర్శకత్వం: కృష్ణారావు సంగీతం: కోదండపాణి

దీపక్ హైదరాబాద్ మినర్వా సికిందరాబాద్ లక్ష్మి వరంగల్

ఆటల సమయాలు, 2-45 6-15 9 30 —హరా రిలీజ్—